ప్రతి అక్షరం - ప్రజల కోసం

# రోమింగ్ న్యూస్

తెలుగు దినపత్రిక

యాదాద్రి భువనగిరి

పేజీలు : 8
సంపుటి : 3
సంచిక : 115

శనివారం 26 అక్టోబర్ 2024 | చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్ | HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD

## తడబడిన రోహిత్ సేన

156 పరుగులకే భారత్ ఆలౌట్!



07

# అంతర్జాతీయ స్థాయిలో బాపూఘాట్

## మూసీ పునరుజ్జీవం, తెలంగాణ అభివృద్ధికి బీఆర్ఎస్, బీజేపీలు అడ్డు తగులుతున్నాయ్



పటేల్ తరహాలో గాంధీ విగ్రహం!

గుజరాత్‌లోని వల్లభ్‌భాయ్ విగ్రహం స్థాయిలో హైదరాబాద్ బాపూఘాట్‌లో ఏర్పాటు

గాంధీ ఐడియాలజీ కేంద్రంగా రూపకల్పన

గుజరాత్‌కు పోటీ ఇవ్వబోతున్నామనే..!

పదేళ్లు ప్రధానిగా మోదీ చేసిందేంటి?

ఏబీపీ సదరన్ రైజింగ్ సమ్మిట్‌లో రేవంత్

దేశంలోనే అత్యుత్తమ క్రీడా పాలసీ కావాలి

వర్సిటీ బిల్లుపై అధికారులకు ఆదేశాలు

హైదరాబాద్‌లోని బాపూఘాట్‌ను అంతర్జాతీయ స్థాయిలో గాంధీ ఐడియాలజీ కేంద్రంగా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. గుజరాత్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విగ్రహం తరహాలోనే బాపూఘాట్‌లోనూ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటుచేస్తామని చెప్పారు. శుక్రవారం ఏబీపీ సదరన్ రైజింగ్ సమ్మిట్‌లో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం సీఎం మాట్లాడారు.

హైదరాబాద్, రోమింగ్ న్యూస్: మూసీ పునరుజ్జీవ కార్యక్రమాన్ని, బాపూఘాట్ అభివృద్ధిని బీజేపీ, బీఆర్ఎస్ వ్యతిరేకిస్తున్నాయని అన్నారు. గుజరాత్‌లో బీజేపీ వాళ్లు సబర్మతి రివర్ ఫ్రంట్ నిర్మించుకోవచ్చు కానీ, తాము మూసీ పునరుజ్జీవం చేస్తామంటే మాత్రం ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. తాము గుజరాత్‌కు పోటీ ఇవ్వబోతున్నందునే తెలంగాణను, హైదరాబాద్‌ను అభివృద్ధి చేయనివ్వకుండా అడ్డుతగులుతున్నారని ఆరోపించారు. అయినా.. గాంధీ వారసులుగా తాము బాపూఘాట్‌ను అభివృద్ధి చేసి తీరుతామని

మిగతా 2 లో




# పేదల ఇళ్ల జోలికి వస్తే ఖబర్దార్

## సుందరీకరణకు ఓకే... ఇల్ల కూల్చివేతలకు నో

మూసీ సుందరీకరణ పేరుతో స్కామ్

సుందరీకరణతో డబ్బులు దండుకునే యత్నం

బిఆర్ఎస్ బాటలోనే రేవంత్ సర్కార్

రాబర్ట్ వాద్రాకు ప్రాజెక్ట్ కట్టబెట్టే యత్నం

మూసీ బాధితులకు మద్దతుగా ధర్నాలో బిజెపి నేతల విమర్శలు



హైదరాబాద్, రోమింగ్ న్యూస్: మూసీ సుందరీకరణకుతాము వ్యతిరేకం కాదని,మూసీ పరివాహకంలో పేదలను తరిమివేయడాన్ని మాత్రమే వ్యతిరేకిస్తున్నామని బిజెపి స్పష్టం చేసింది. పేదలకు అన్యాయం జరగకుండా మూసీ సుందరీకరణ చేపడితే తాము కరసేవ కూడా చేస్తామని స్పష్టం చేసింది. మూసీ పేదలకు మద్దతుగా ఇందిరాపార్క్ వద్ద బిజెపి

మిగతా 2 లో



### భారత్, చైనాల మధ్య కుదిరిన సయోధ్య

సరిహద్దు వెంబడి బలగాల ఉపసంహరణ

వెనక్కి వెళుతున్న ఇరు దేశాల బలగాలు

04




### నగరంలో మరోసారి భారీగా డ్రగ్స్ పట్టివేత

రూ.25 లక్షలు విలువ చేసే డ్రగ్స్ స్వాధీనం

నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ వెల్లడి

04



### ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై హైకోర్టులో విచారణ

తదుపరి విచారణ నవంబర్ 4కు వాయిదా

04

# కరెంటే ఛార్జీలే తెలంగాణ ఉద్యమ పునాది



కాంగ్రెస్ పది నెలల పాలనలో మళ్లీ పాతరోజులు

ఛార్జీల పెంపు ప్రతిపాదనలను తిరస్కరించండి

ఇఆర్‌సి బహిరంగ విచారణలో కెటిఆర్ వినతి

కరెంట్ ఛార్జీల పెంపు కారణంగానే తెలంగాణ ఉద్యమం పుట్టిందని కేటీఆర్ గుర్తు చేశారు. ఆనాడు ఛార్జీలు పెంచితేనే కేసీఆర్ ఉద్యమం మొదలుపెట్టారని తెలిపారు. మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే అదే పరిస్థితి తేవటం శోచనీయమని అన్నారు.

రాజన్నసిరిసిల్ల, రోమింగ్ న్యూస్: ఈఆర్సీ ఛైర్మన్ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారని.. ఈ ప్రాంత బిడ్డగా తెలంగాణ ప్రయోజనాలకు నష్టం చేకూర్చే ప్రతిపాదనలను తిరస్కరించాలని మిమ్మల్ని కోరుతున్నా అని అన్నారు. విద్యుత్ వ్యాపార వస్తువుగా చూడవద్దని.. రాష్ట్ర ఆర్థిక ప్రగతికి చోదక శక్తిగా భావించాలని కోరారు. విద్యుత్ ఛార్జీల పెంపునకు సంబంధించి ఈఆర్సీ సిరిసిల్లలో ఏర్పాటు చేసిన

మిగతా 4 లో



## ఏక్ పోలీస్-ఏక్ స్టేట్' విధానాన్ని అమలు చేయాలి

హైదరాబాద్‌లో పోలీస్ కుటుంబాల ఆందోళన

సచివాలయం ముందు ధర్నాకు యత్నం

అడ్డుకుని పంపించేసిన పోలీసులు

హైదరాబాద్, రోమింగ్ న్యూస్: పోలీస్ కానిస్టేబుల్ భార్యల ముట్టడితో సచివాలయం వద్ద ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. 'ఏక్ పోలీస్ ఏక్ స్టేట్' విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పోలీసు కానిస్టేబుల్ భార్యలు శుక్రవారం నాడు సచివాలయం ముట్టడికి యత్నించారు. 'ఏక్ పోలీస్-ఏక్ స్టేట్' విధానాన్ని అమలు చేసి తమ భర్తలకు ఒక దగ్గర డ్యూటీ చేసే అవకాశం కల్పించాలని కానిస్టేబుళ్ల భార్యలు

మిగతా 2 లో


## బ్యారేజీల్లో 2019 నుంచే సమస్యలు

డిజైన్ల మార్పుతో అంచనా వ్యయం పెరిగింది

కాళేశ్వరం కమిషన్ ఎదుట ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు

మాటలకు, అఫిడవిట్ కు పొంతనలేదని కమిషన్ ఆగ్రహం

### కాఫర్ డ్యాం నీటమునగడంతో ఎత్తు పెంచాం



హైదరాబాద్, రోమింగ్ న్యూస్: : మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో 2019 నుంచే సమస్యలు వచ్చాయని ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు కాళేశ్వరం కమిషన్ కు తెలిపారు. ఇవాళ రెండో రోజు విచారణకు హాజరైన ఆయన పలు కీలక విషయాలను

మిగతా 2 లో



## మంత్రి కొండా సురేఖకు కోర్టు మొట్టికాయ

ఇకముందు ఇలాంటి వ్యాఖ్యలు చేయొద్దు

పరువు నష్టం కేసు విచారణ వచ్చే నెల 21కి వాయిదా

హైదరాబాద్, రోమింగ్ న్యూస్: మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు మొట్టికాయలు వేసింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన రూ.100 కోట్ల పరువునష్టం కేసులో మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై నాంపల్లి కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సురేఖ వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా

మిగతా 2 లో

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శనివారం
26 అక్టోబర్
2024





# అంతర్జాతీయ స్థాయిలో బాపూఘాట్



మొదటి పేజీ తరువాయి

పునరుద్ఘాటించారు. ఇక దక్షిణాది రాష్ట్రాలను కేంద్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని రేవంత్ ఆరోపించారు. ఈ రాష్ట్రాలకు ప్రధాని మోదీ అందించిన సహకారం చాలా తక్కువ అని అన్నారు. ఉత్తరాది రాష్ట్రాలతో పోల్చితే.. దక్షిణాది రాష్ట్రాల నుంచే పన్నులు ఎక్కువగా చెల్లిస్తున్నామని, అయినా వాటిలో తిరిగి పొందేది మాత్రం చాలా తక్కువగా ఉంటోందన్నారు. తెలంగాణ నుంచి కేంద్రానికి పంపించే ప్రతి రూపాయిలో కేవలం 40 పైసలు మాత్రమే వెనక్కి వస్తున్నాయని తెలిపారు. అదే ఉత్తరప్రదేశ్ నుంచి మాత్రం కేంద్రానికి రూపాయి వెళ్తే.. రూ.7 వస్తున్నాయని, బిహార్‌కు రూ.6వెనక్కి వస్తున్నాయని అన్నారు.

**దక్షిణాది రాష్ట్రాల పట్ల వివక్ష**

కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను దక్షిణాది రాష్ట్రాలు ఆహ్వానిస్తున్నా.. నిధుల విషయంలో మాత్రం వివక్షే ఎదురవుతోందని సీఎం రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఉత్తర భారతదేశానికి చెందిన వ్యక్తి కావడమే ఈ ప్రాంతాన్ని పట్టించుకోకపోవడానికి కారణమన్నారు. గతంలో ఉత్తరాది నుంచి ఎవరైనా ప్రధాని అయితే.. దక్షిణాదికి చెందిన వ్యక్తిని రాష్ట్రపతిని చేసే సంప్రదాయాన్ని కాంగ్రెస్ పాటించిందని తెలిపారు. మోదీ వచ్చాక ఈ సంప్రదాయాన్ని తుంగలో తొక్కారని ఆరోపించారు. మూడు సార్లు అధికారం చేపట్టి.. దేశ ప్రజల కోసం ఏ సంస్కరణలు తీసుకువచ్చారని ప్రశ్నించారు. పార్టీలను విడగొట్టి,, ప్రభుత్వాలను పడగొట్టేందుకు పనిచేయడం తప్ప.. ప్రధానిగా ప్రజలకు మోదీ పార్టీ చేసిందేమీలేదని ఆరోపించారు. భావోద్వేగ రాజకీయాలతో ఉత్తర, దక్షిణ భారతదేశాన్ని విభజించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

**కేసీఆర్ బయటకు ఎందుకు రావడంలేదు?**

పదేళ్లు ప్రభుత్వాన్ని నడిపించిన గత సీఎం కేసీఆర్.. పదిసార్లు కూడా సెక్రటేరియట్‌కు రాలేదని రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రతిపక్ష హోదా ఇస్తే పది నిమిషాలు అసెంబ్లీలో కూర్చుని వెళ్లిపోయారని తెలిపారు. కేసీఆర్‌కు ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉంటే బయటకు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. "కేసీఆర్ తనకు తానే స్వాతంత్ర్య సమరయోధుడినని చెప్పుకొంటారు. ఫాంహౌసలో పడుకొంటారు. పదేళ్లలో ఒక్కసారి కూడా సచివాలయానికి రాలేదు. గత పది నెలల్లో ఒక్కసారి కూడా అసెంబ్లీకి రాలేదు. ప్రజాస్వామ్యంపై గౌరవం ఉంటే ఎందుకు రావట్లేదు? తానొక జమీందార్‌గా, ప్రజలందరూ గులాములుగా కేసీఆర్ భావిస్తుంటారు. అందుకే బయటకు రావడంలేదు" అని రేవంత్ అన్నారు. ఫ్యూచర్ సిటీ, రీజినల్ రింగురోడ్డు, రేడార్ స్టేషన్, ఇరిగేషన్ ప్రాజెక్టులతో తెలంగాణ పురోగతిని సాధించి గుజరాత్‌కు పోటీ ఇస్తుందనే విషయం తెలిసే తమ ప్రయత్నాలను ఆపేందుకు బీజేపీ, బీఆర్ఎస్ కలిసి ప్రయత్నం చేస్తున్నాయని రేవంత్ ఆరోపించారు. బీఆర్ఎస్ వ్యతిరేకించిన మరుసటి రోజే కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ప్రభుత్వ నిర్ణయాలను తప్పుబడతారని అన్నారు. అయినా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తే తప్పేంటని ప్రశ్నించారు.

**నవంబరు నెలాఖరులోగా క్రీడా పాలసీ**

దేశంలోనే అత్యుత్తమంగా ఉండేలా రాష్ట్ర క్రీడా పాలసీని రూపొందించాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. తుది ముసాయిదాను నవంబరు నెలాఖరులోగా సిద్ధం చేయాలన్నారు. ఇందు కోసం క్రీడాకారులు, నిపుణులతో సంప్రదించడంతోపాటు విస్తృతంగా అధ్యయనం చేయాలన్నారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీ బిల్లును సాధ్యమైనంత త్వరగా రూపొందించాలని సూచించారు. క్రీడా పాలసీపై శుక్రవారం తన నివాసంలో అ౨ధికారులతో సీఎం సమీక్షించారు. మరో పది రోజుల్లోనే క్రీడా పాలసీకి సంబంధించిన గవర్నింగ్ బాడీని ఖరారు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకాడమీ, స్పోర్ట్స్ అ౨థారిటీ ఆఫ్ తెలంగాణకు సంబంధించిన పలు అంశాలను అధికారులు వివరించ గా.. సీఎం పలు మార్పుచేర్పులను సూచించారు. దక్షిణకొరియా క్రీడా వర్సిటీ ప్రతినిధులతో చర్చించిన అంశాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. దీంతోపా టు ఆస్ట్రేలియాలోని క్వీన్స్‌ల్యాండ్ వర్సిటీ విధానాలపై అధ్యయనం చేయాలన్నారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీ య క్రీడా పోటీలకు సంబంధించిన క్యాలెండర్‌ను తయారుచేయాలని, రెండేళ్లలో నేషనల్‌గేమ్స్‌కు తెలంగాణ ఆతిథ్యమిచ్చేలా ఒలింపిక్ అసోసియేషన్‌ను సంప్రదించాలని అన్నారు.

# పేదల ఇళ్ల జోలికి వస్తే ఖబర్దార్



మొదటి పేజీ తరువాయి

చేపట్టిన ధర్నాలో కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఈటెల రాజేందర్, మహేశ్వర్‌రెడ్డి తదితరులు మాట్లాడారు. మూసీ ప్రాజెక్ట్‌కు లక్షన్నర కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ప్రాజెక్టును వ్యతిరేకిస్తున్న వారు మూడు నెలల పాటు మూసీ పరివాహక ప్రాంతాల్లో నివాసం ఉంటే ప్రాజెక్టును విరమించుకుంటానంటూ ముఖ్యమంత్రి రేవంత్ చేసిన సవాల్‌ను స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నాం.. మూసీ పరివాహక ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజల కోసం వారి ఇళ్లలో నివాసం ఉండేందుకు మేము సిద్ధం అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 10 నెలలు పూర్తి కావస్తోందని.. నిరుపేదలకు ఇచ్చేందుకు ఏ ఇంటికి రేవంత్ సర్కార్ శంకుస్థాపన చేయలేదని, భూమి పూజ చేయలేదని విమర్శించారు. కొత్తగా ఇవ్వకపోగా ఏండ్లుగా నివసిస్తున్న నిరుపేదల ఇండ్లను కూలుస్తోందని మండిపడ్డారు. ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయని.. ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలను గారడీలుగా మార్చి మసిపూసి మారేడుకాయ చేశారన్నారు. ప్రజలను సోనియా, రాహుల్, రేవంత్ మభ్యపెట్టారని విమర్శించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు వాళ్ళు కూడా కార్పొరేషన్ ఏర్పాటు చేశారని.. ప్రజల ఇండ్లకు మార్కింగ్ వేసి ప్రజలను భయపెట్టారని తెలిపారు. కేసీఆర్ దారిలోనే రేవంత్ వెళ్తున్నారని ఆరోపించారు. మూసీ సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదని.. కానీ పేదల ఇండ్లను కూలిస్తే మాత్రం ఊరుకోబోమని హెచ్చరించారు. మూసీకి ఇరువైపులా రిటైనింగ్ వాల్ సుందరీకరణ చేసుకోవాలన్నారు. మూసీ బాధితులు ఎవరైనా కాంగ్రెస్ ప్రభుత్వానికి, రేవంత్‌కు మూసీ పక్కన ఉండలేక పోతున్నామని చెప్పారా.. మా ఇండ్లు కూల్చమన్నారా. రేవంత్‌కు కలపడినట్టు ఉంది. అయితే ఆ కల లక్షన్నర కోట్లపైన అయి ఉండొచ్చు.. కానీ పేద ప్రజలకు మంచి చేయాలనేది మాత్రం కాదు అంటూ వ్యాఖ్యలు చేశారు. మూసీ బాధితులకు అండగా బీజేపీ ఉంటుందని స్పష్టం చేశారు. వారికోసం అవసరమైతే చంచల్ గూడ జైలుకు అయినా, చర్లపల్లి జైలుకు అయినా వెళ్లేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. రేవంత్ పోలీసులతో వస్తాడా? ఎలా వస్తాడో కానీ బస్తీల్లోకి రావాలి. ఆయన్ను ప్రజలు ఏమనకుండా మేము రక్షణగా ఉంటాం.. సెక్యూరిటీ విషయంలో ఆయనకు చింత అక్కర్లేదు. డ్రైనేజీ సిస్టం లేకుండా మూసీ సుందరీకరణ ఎలా సాధ్యం. రేవంత్‌కు పేదలకు కనీస సౌకర్యాలు అందించడం ముఖ్యమా.. మూసీ సుందరీకరణ అవసరమో తేల్చుకోవాలి. వాస్తవానికి మాకు రెండూ ముఖ్యమే.. కానీ ముందు పేదలకు మౌలిక సదుపాయాలు కల్పించి తర్వాత సుందరీకరణ చేసేవాళ్ళం. కాంగ్రెస్ ప్రభుత్వానికి దిశ, దశ లేదు. ఎలా ఆర్థిక వనరులు సమకూర్చుకుంటారో కూడా తెలియడం లేదు. ఒక బస్తీలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దాష్టికానికి ఓ వ్యక్తి గుండెపోటుతో చనిపోయారని తెలిసింది. మూసీ పరివాహక ప్రాంత ప్రజలు ఆవేదన చెందకండి.. మీకు అండగా బీజేపీ ఉంటుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు. మూసీప్రాజెక్ట్ అంతా రాబర్ట్ వాద్రా కోసమే అని కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పెద్దలను ప్రసన్నం చేసుకునేందుకు, ఈ ప్రాజెక్ట్ చేపడుతున్నారని అన్నారు. రాబర్ట్ వాద్రా ఇటీవల హైదరాబాద్ వచ్చి గుడిని దర్శించారని అంటున్నారని, అసలు విషయం మూసీ ప్రాజెక్ట్ కోసమేనని అన్నారు. మొన్నటి వరకు హైడ్రా జరిగింది.. ఆ బాధితుల్లో జేసీబీ, బుల్డోజర్లు అనే భయం కనిపించాయి. ఇప్పుడు మూసీ బాధితులను చూస్తుంటే వారిలో బీజేపీ ఉందనే భరోసా కనిపిస్తోంది. కాంగ్రెస్ విధానాలపై ప్రజలకు అండగా ఉండి బరాబర్ కొట్లాడుతాం అని బండి సంజయ్ స్పష్టం చేశారు. మూసీ ఒకప్పుడు మంచినీళ్లు అందించిందని.. ఇప్పుడు విషం కక్కుతోందన్నారు. నేను పాదయాత్ర చేసినప్పుడు కళ్లారా చూశా. మూసీ సర్వ నాశనం కావడానికి కారణం కాంగ్రెస్. పరిశ్రమలకు అడ్డగోలుగా పెట్టుకోవాలని చెప్పి అనుమతి ఇచ్చింది వారు కాదా. మొన్న రేవంత్ లండన్ పోయి ఒక నది చూశాడు.. అది చూసే లక్షన్నర కోట్లు అన్నాడు. నిన్న సియోల్‌కు నేతలను పంపాడు.. వాళ్ళు ఎంత చెప్తారో మరి. రేవంత్.. ముందు మంత్రులను మూసీ పరివాహక ప్రాంతాల్లో తిరగమను. అలా వెళ్తే ప్రజలు వాళ్ళను గంప కింద కుమ్ముతారనే భయం రేవంత్‌కు ఉంది. రేవంత్ మొన్న మూసీ సుందరీకరణ అని ఒకసారి అంటాడు.. పునరుజ్జీవనం అని ఒకసారి అంటాడు.. ఏంటో ఆయనకే క్లారిటీ లేదు. లక్షన్నర ఖర్చు అన్నాడు.. మళ్ళీ నేను అనలేదు అంటున్నాడు. మూసీ ప్రక్షాళన పేదల కోసం కాదు.. ఇదంతా కాంగ్రెస్ అధినాయకురాలు సోనియా అల్లుడి కోసమే. బీఆర్ఎస్ నేతలకు దీనిపై మాట్లాడే హక్కు లేదు.. వారిది నోరా.. మోరా అంటూ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆరు గ్యారెంటీలను డైవర్ట్ చేసేందుకే హైడ్రా, మూసీ అంటూ డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ఒక డ్రామా కంపెనీ అని.. ఆ పార్టీలో ఎవరికీ వారు సీఎంలంటూ సెటైర్ విసిరారు. సబర్మతి ఖర్చు రూ.7 వేల కోట్లు అని, నమామి గంగ ఖర్చు రూ.40 వేల కోట్లు అయితే మూసీకి లక్షన్నర కోట్లా అని ప్రశ్నించారు. ఒక్క కిలోమీటర్‌కు 2 వేల కోట్లా అని నిలదీశారు. ఇంతకంటే కాస్ట్‌లీ ప్రాజెక్టు.. కాస్ట్ లీ స్కామ్ ప్రపంచంలో లేదన్నారు. దోషులు ప్రజలు కాదు.. అక్రమంగా కూల్చుతున్న ప్రభుత్వమే దోషి అని అన్నారు. మాకు కేసులు, లాఠీలు కొత్త కాదు. ఎన్ని జైళ్లు కట్టుకుంటావో కట్టుకో రేవంత్.. మేము కొట్లాడేందుకు సిద్ధం. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు రోడ్లపై తిరగకుండా చేస్తాం. మీ అల్లుడికి పైసలు కావాలంటే కాంగ్రెస్ నేతలు దోచుకున్న వాటిలో నుంచి ఇవ్వండి.. పేదల వద్ద నుంచి లాక్కుంటామంటే ఊరుకోం అంటూ బండి సంజయ్ హెచ్చరించారు. రేవంత్ లంకె బిందెలు ఖాళీగా ఉన్నాయని చెప్పావు కదా.. ఆ లంకె బిందెలు మూసీలో ఉన్నాయా? అంటూ బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శలు గుప్పించారు. బీజేపీ మహాధర్నాలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ హయాంలోనే ఆ ఇండ్లకు అనుమతి ఇచ్చారని.. ఇప్పుడు ఎలా అక్రమమయ్యాయో రేవంత్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మూసీ సుందరీకరణను ఏటీఎంలాగా మార్చుకోవాలనుకుంటున్నారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమీషన్లు, అక్రమ సంపాదన కోసం పేదల ఇండ్లను కూలిస్తే ఊరుకోబోమన్నారు. మాకు లండన్, సియోల్ అక్కర్లేదు.. మాకు మా హైదరాబాద్ లాగానే ఉంచండి చాలు. గతంలో కేసీఆర్ ఇస్తాంబుల్ లాగా మారుస్తామని చెప్పారు. ఇప్పుడు మీరు లండన్, సియోల్ అంటున్నారు. రేవంత్ సర్కార్‌కు పేదల భూములే కనిపిస్తున్నాయా? ఎంఐఎం నేతలవి కనిపించడం లేదా. పేదలవి కూల్చి.. ఎంఐఎం నేతలవి ఎందుకు కూల్చడం లేదు. డీపీఆర్.. లేకుండా ఎలా అభివృద్ధి చేస్తామని చెబుతున్నారు.. ఎలా కూలుస్తున్నారు. పేదల ఇండ్లు కూలిస్తే ఊరుకునేది లేదని ఏలేటి మహేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు.



# బ్యారేజీల్లో 2019 నుంచే సమస్యలు

మొదటి పేజీ తరువాయి

కమిషన్‌కు తెలిపారు. మొదట నిర్మించిన కాఫర్ డ్యాం వరదలో మునిగిపోవడంతో ఎత్తు పెంచాల్సి వచ్చిందని చెప్పారు. డిజైన్ల ఖరారులో ఆలస్యం, మార్పుల కారణంగా అంచనా వ్యయం పెరిగిందని కమిషన్‌కు వివరించారు. డిజైన్‌లో మార్పులతో అంచనా వ్యయం అంత భారీగా పెరుగుతుందా? అంటూ కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసిందని తెలుస్తోంది. కాళేశ్వరానికి ముందు ప్రాణహిత - చేవెళ్ల కోసం రూ.14వేల కోట్లకు పైగా విలువైన పనులు చేశారని, అందులో రూ.750 కోట్ల విలువైన పనులు ఫలితం లేకుండా పోయాయని వెంకటేశ్వర్లు తెలిపారు. సవరించిన అంచనా వ్యయాన్ని అప్పటి నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి ఆమోదించారని చెప్పారు. మేడిగడ్డ విషయంలో సబ్ స్టాన్షియల్ సర్టిఫికెట్, మిగతా రెండు బ్యారేజీలకు పూర్తి సర్టిఫికెట్ ఇచ్చామని వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక అంశాలు, భూసేకరణ వల్లే బ్యారేజీల పనుల్లో ఆలస్యం అయినట్లు వివరించారు. అఫిడవిట్‌లో ఇచ్చిన సమాచారానికి, చెబుతున్న సమాధానాలకు పొంతన లేదని కమిషన్ మరోమారు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. మూడు బ్యారేజీలకు సంబంధించి స్పష్టంగా సమాధానాలు ఇవ్వాలని ఆదేశించింది. కొన్ని ప్రశ్నలకు సమాధానాలు, వాటికి ఆధారాలను సోమవారం సమర్పిస్తానని వెంకటేశ్వర్లు తెలుపడంతో కమిషన్ ఆమోదించింది.

# ఏక్ పోలీస్-ఏక్ స్టేట్' విధానాన్ని అమలు చేయాలి



మొదటి పేజీ తరువాయి

డిమాండ్ చేశారు. అది అమలు అయ్యే వరకు మెస్ తీసివేసి ఒకే దగ్గర 3 నుంచి 5 సంవత్సరాలు పోస్టింగ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రిక్రూట్‌మెంట్ విధానంలో ప్రత్యేక బలగాలుగా కొంతమంది ఉద్యోగులను తీసుకుంటారని, బెటాలియన్ల ఉద్యోగాలు చేయడం వల్ల తాము కుటుంబాలకు దూరమవుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. కానిస్టేబుల్స్ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున సెక్రటేరియట్ వద్దకు చేరుకోవడంతో టెన్షన్ వాతావరణం నెలకొంది.గత కొన్నిరోజులుగా జిల్లాల్లో కొనసాగుతున్న బెటాలియన్ పోలీస్ కుటుంబాల ఆందోళనలు హైదరాబాద్‌కు వ్యాపించాయి. బెటాలియన్ పోలీస్ కుంటుంబాల సభ్యులు సచివాలయ ముట్టడికి యత్నించారు. సెక్రటేరియట్ ముందు బెటాలియన్ కానిస్టేబుళ్ల భార్యలు, కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. ఒకే దగ్గర విధులు నిర్వర్తించేలా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మొండి వైఖరితో ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. ఏక్ పోలీస్ హామీ ఏమైందని ప్రభుత్వాన్ని నిలదీశారు. తమ కుటుంబ సభ్యుల బాధలను అర్థం చేసుకోవాలన్నారు. కాగా, వారిని అడ్డుకున్న పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అందరి పోలీసుల్లాగే తమ భర్తలు కూడా పరీక్షలు రాసి, ఫిజికల్ టెస్టుల్లో పాసై, 9 నెలలు కఠోర శిక్షణ తీసుకున్నవారేగా? వాళ్లకెందుకు మిగతా సివిల్, ఏఆర్ పోలీసుల్లాగా ఒకే చోట డ్యూటీలు వేయరు? వాళ్లను కట్టుకున్న పాపానికి మేమేం తప్పు చేశాం? అంటూ బాధిత బెటాలియన్ కానిస్టేబుళ్ల భార్యలు ప్రభుత్వాన్ని నిలదీసారు. 'మా భర్తలు ఏడాదికి మూడు జిల్లాలు తిరగాల్సి వస్తుంది. మేము ఎక్కడ ఉండాలి? మా బిడ్డలు ఎక్కడ చదువుకోవాలి? చేసేది పోలీసు ఉద్యోగమైనా ఈ తిరుగుడేంది?' అని ప్రశ్నించారు. పోలీసు ఉద్యోగం చేస్తున్న తమ భర్తలను తోటి పోలీసులే జీతగాండ్లలాగా చూస్తున్నారని.. పొద్దున్నే పలుగు, పారలతో గడ్డి పీకిస్తున్నారని కన్నీటి పర్యంతమయ్యారు. రాష్ట్రంలో సివిల్, ఏఆర్ పోలీసుల మాదిరిగానే బెటాలియన్ పోలీసులకు వారు కోరుకున్న జిల్లాలో కనీసం 3-5 ఏండ్లు ఒకే చోట పనిచేసే వెసులుబాటు కల్పించాలని ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు. దీని వల్ల పిల్లల చదువులకు అంతరాయం లేకుండా ఉంటుందని, ఉద్యోగభారం తగ్గుతుందని చెబుతున్నారు. గతంలో టీజీఎస్పీ బెటాలియన్లలో పనిచేసే సిబ్బందికి 15 రోజులు డ్యూటీ ఉంటే ఎక్కడో మారుమూల స్టేషన్ నుంచి ఇంటి ప్రయాణానికి ఒకరోజు కేటాయించినా 3 రోజులు కుటుంబంతో గడిపే అవకాశం ఉండేది. ప్రస్తుతం 26 రోజులు డ్యూటీ చేసిన తర్వాత నాలుగు రోజులు సెలవు తీసుకోవాలని నిబంధనను కొత్తగా వచ్చిన ఏడీజీ సంజయ్‌కుమార్ జైన్ తీసుకురావడంతో ఇబ్బందులు ఎదుర్కొంటామని పోలీసులు చెబుతున్నారు. రాష్ట్రంలో 13 బెటాలియన్స్ ఉన్నాయి. ఒక్కో బెటాలియన్‌లో 1500 మంది చొ ప్పున సిబ్బంది ఉంటారు. జిల్లా హెడ్‌క్వార్టర్‌లో కచ్చితంగా 200 మంది పహారా ఉంటారు. మిగిలిన వారిని ఏ బీ సీ డీ ఈ ఎఫ్ జీ కంపెనీలుగా విభజిస్తారు. ఆయా బెటాలియన్ పరిధిలోని ఒక పోలీస్ స్టేషన్‌లో కనీసం 3 నెలలు డ్యూటీ చేయాల్సి ఉంటుంది. బెటాలియన్ పరిధిలోని అన్ని పీఎస్‌లకు రొటేట్ అవుతుండాలి. దీనిని మార్చేందుకు కేసీఆర్.. 'ఏక్ పోలీస్'ను ప్రవేశపెడదామనుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 26రోజుల డ్యూటీ విధానాన్ని తీసుకొచ్చింది.

# మంత్రి కొండా సురేఖకు కోర్టు మొట్టికాయ

మొదటి పేజీ తరువాయి

ఉన్నాయని మండిపడింది. ఓ బాధ్యత కలిగిన మహిళా మంత్రి ఇలాంటి కామెంట్స్ చేయడం ఆశ్చర్యాన్ని కలిగించిదని వ్యాఖ్యానించింది. అలాంటి వ్యాఖ్యలు సమాజంలో చెడు ప్రభావాన్ని చూపుతాయని తెలిపింది. ఆమె వ్యాఖ్యలను మీడియా, సోషల్ మీడియా, యూట్యూబ్, ఫేస్‌బుక్, గూగుల్ ఎ÷-లాట్‌ఫామ్‌ల నుంచి తొలగించాలని ఆదేశించింది. ఇంకెప్పుడూ కేటీఆర్ గురించి అడ్డగోలు వ్యాఖ్యలు చేయవద్దని స్పష్టం చేసింది. మంత్రి కొండా సురేఖపై భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వేసిన పరువు నష్టం దావాపై సిటీ సివిల్ కోర్టులో విచారణ జరిగింది. కేటీఆర్‌పై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోలను న్యూస్ ఛానళ్లు, యూట్యూబ్, సోషల్ మీడియాలో తొలగించాలని పేర్కొంది. అనంతరం తదుపరి విచారణను కోర్టు వచ్చే నెల 21కి వాయిదా వేసింది. తన పరువుకు భంగం కలిగేలా కొండా సురేఖ వ్యాఖ్యలు చేశారంటూ ఆమెపై రూ.100కోట్లకు కేటీఆర్ దావా వేసిన విషయం తెలిసిందే. గతంలోనూ కొండా సురేఖ ఇలాంటి వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సంఘం ఈ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించింది. అయినప్పటికీ మంత్రి కొండా సురేఖలో ఎలాంటి మార్పు రాలేదు. తన వ్యక్తిత్వ హననం చేసే విధంగా చేసే ఏ ఆరోపణలను సహించేది లేదని ఇప్పటికే కేటీఆర్ స్పష్టం చేశారు. ఇకపై తన గురించి ఇలాంటి వ్యాఖ్యలు చేసే వారికి ఆయన ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు. కేసులో కోర్టు తాజా కామెంట్లతో కేటీఆర్ కు బలం చేకూరినట్లయింది. కొండా సురేఖపై దాఖలుచేసిన పరువునష్టం దావాలో కేటీఆర్ ప్రజాప్రతినిధుల కోర్టులో తన వాంగ్మూలం ఇచ్చిన విషయం తెలిసిందే. మంత్రి మాట్లాడిన మాటలు కొన్ని చెప్పలేని విధంగా ఉన్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. వ్యక్తిగతంగా తనకు, పార్టీ ప్రతిష్ఠకు గండికొట్టాలనే ఉద్దేశంతో అనుచిత వ్యాఖ్యలు చేశారని తెలిపారు. బహిరంగంగా అసభ్య పదజాలాన్ని చదవడం మంచిదికాదని, ఆమె చేసిన వ్యాఖ్యలను పిటిషన్‌లో పేర్కొన్నట్టు విన్నవించారు. కావాలని తనపై నిరాధార ఆరోపణలు చేశారని కేటీఆర్ చెప్పారు. ఆ వ్యాఖ్యలు టీవీ చానళ్లు, సామాజిక మాధ్యమాలు, డిజిటల్ మీడియాలో ప్రసారం అయ్యాయని, ఆ వార్తా కథనాల ద్వారా సాక్షులుగా ఉన్నవారు తీవ్ర కలత చెందారని తెలిపారు. టీవీల్లో, పత్రికల్లో, సామాజిక మాధ్యమాల్లో, డిజిజల్ మీడియాలో వచ్చిన వార్తాకథనాలకు సంబంధించిన క్లిప్పింగులను ఫిర్యాదు పత్రానికి జోడించినట్టు వివరించారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శనివారం 26 అక్టోబర్ 2024






# సమగ్ర వ్యవసాయ విధానమే శరణ్యం !

ప్రభుత్వాలు రైతులను ఆదుకోవడం వదిలేసి కేవలం ఉచిత పథకాలతో వారిని బుట్టలో వేసుకునే ప్రయత్నాలు కొనసాగిస్తున్నాయి. సమగ్ర వ్యవసాయ విధానాలు రూపొందించడంలో పాలకులు ఎప్పటి కప్పుడు విఫలం అవుతూనే ఉన్నారు. ఇలా ఎన్నాళ్లు చేసిన ప్రయోజనం శూన్యమని తేలింది. రైతుబంధు, రైతు రుణమాఫీ అన్నది కేవలంతాతా÷-కాలిక లేపనం తప్ప మరోటి కాదు. ఇలా చేస్తూ పోతే ఖజానా గుల్లవ్వడం తప్ప రైతులు బాగు పడరు. అలా బాగుపడివుంటే ఈ పాటికి రాజులయ్యేవారు. అలా కాకుండా నిపుణులతో చర్చించి వారి సమస్యలను ఎజెండా చేసుకుని ముందుకు సాగాలి. నిజానికి రైతులకు కావాల్సింది ఇలాంటి తాయిలాలు కావని గుర్తించాలి. ముందుగా సాగునీట సమస్యను పరిష్కరించాలి. నీరు అందుబాటులో లేకుంటే కమ్యూనిటీ బోర్ల ద్వారా నీటిని అందించాలి. చెరువులు, కుంటలను బాగు చేయాలి. కాలువలను మరమ్మత్తులు చేయాలి. నదుల నుంచి నీరు చెరువుల్లోకి వచ్చేలా చేయాలి. చిన్ననీటి వనరులను అభివృద్ధి చేయాలి. ఇకపోతే ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచాలి. ఏ పంటలు వేయాలో..ఏ భూమిలో ఏ పంటలు పండిస్తే మంచిదో ముందే తెలియచేయాలి. రైతులను కమిటీలుగా ఏర్పాటు చేసి వారు సమిష్టి వ్యవసాయం దిశగా అడుగులు వేసేలా చేయాలి. వారు వేసే పంటలను సకాలంలో మద్దతు ధరలు చెల్లించి కొనుగోలు చేయాలి. లేదా అందుకు తగ్గట్లుగా మార్కెట్‌ను కల్పించాలి. పంటలకు అవసరమైన రుణాలను తక్కువ వడ్డీలకు లేదా వడ్‌ఈలేని రుణాలను అందించాలి. ఉచిత కరెంట్‌ను కూడా అవసరమైన మేరకు మాత్రమే వినియోగించేలా నియంత్రణ చేయాలి. ప్రకృతి వైపరీత్యాల సమయంలో నష్టపోయిన పంటలకు వెంటనే పరిహారం అందించేలా బీమా సదుపాయం కల్పించాలి. ఇవన్నీచేయడం ద్వారా రైతులను ఆదుకోవచ్చు. అభివృద్ధి చేయవచ్చు. ఇప్పుడు వ్యవసాయానికి చేస్తున్న ఖర్చులను విభజిస్తే ఇవన్నీ సాకారం అవుతాయి. అలాగే పంటలు పండించే రైతులకు దీని ద్వారా నేరుగా మేలు జరుగుతుంది. పంటలు వేయని, పండిచని రైతులకు ఇవన్నీ వర్తించకుండా చూడాలి. నిజమైన రైతులకు ప్రయోజాలను కల్పించిన వారం అవుతాం. కానీ ఓటు బ్యాంక్‌కు అలవాటు పడ్డ పాలకులు, ఎంతసేపు రైతుబంధు, రుణమాఫీ అంటూ గోల చేస్తున్నారు. ఉచితవిద్యుత్, రైతుబంధు ద్వారా పంట పెట్టుబడి, సాగునీటి సౌకర్యాలు కల్పిస్తున్నా రైతులు అప్పుల్లో కూరుకుపోతున్నారు. పంటల కోసం తెగ అప్పులు చేసి, ఆ తరవాత తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. రాష్ట్రంలో ఆత్మహత్యకు పాల్పడిన ఒక్కో రైతుకు సగటున రూ.3 నుంచి రూ. నాలుగున్నర లక్షల అప్పు, 5 ఎకరాల్లోపు భూములు ఉన్నట్లు గుర్తించారు. ఆత్మహత్య చేసుకున్న రైతుల్లో 92శాతం మంది కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్‌బీమా యోజనలో చేరలేదని తెలుస్తోంది. 47శాతం మంది రైతులు ఆత్మహత్యలు అప్పుల వల్లనే చేసుకుంటున్నట్లు ఎన్‌ఐఆర్‌డీపీఆర్ గుర్తించింది. రైతుల ఆదాయం తగ్గిపోయిందని, వేలల్లో ఆదాయం ఉంటే లక్షల్లో అప్పులు ఉండడం వల్లనే ఒత్తిడిలు భరించలేక అప్పుల పాలవుతున్నట్లు సర్వేలు చెబుతున్నాయి. అప్పులు ఇచ్చిన వారి ఒత్తిడి భరించలేక ఆత్మహత్యలు జరుగు తున్నట్లు నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీరాజ్ గుర్తించింది. నవంబర్, ఏప్రిల్, మే నెలల్లో ఆత్మహత్యలు జరుగుతున్నాయి. రుణ మాఫీలు సరిగా జరగకపోవడం, దీనిపై సరైన నిర్ణయం లేకపోవడం వల్ల రైతుల్లో తీవ్రమైన అసంతృప్తి, ఆందోళన నెలకొంటుంది. దీనికి తోడు జిల్లాల్లో కౌలు రైతుల పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. కౌలు రైతుల్లో సగం మంది అప్పులపాలై ఆందోళన చెందుతున్నారు. వీరికి కనీసం రైతుబంధు లాంటి స్కీములు కూడా అమలు చేయకపోవడం వల్ల వారు అసంతృప్తితో ఉన్నారు. సాగుభూమి ఎప్పటికప్పుడు తగ్గిపోవడం, కమతాలు చిన్నవిగా ఉండడం, వ్యవసాయంపై ప్రభావం చూపుతున్నట్లు స్పష్టమవుతోంది. సాగు చేస్తున్న పంటలకు ఆశించిన ధరలు రాకపోవడం వల్ల రైతులకు ఇబ్బందులు ఎదురవు తున్నాయి. రైతుల అవసరాల మేరకు బ్యాంకులు రుణాలు అందించడం లేదు. దీంతో వడ్డీ వ్యాపారస్తుల వద్దకు వెళ్లాల్సి వస్తోంది. తీరా అప్పులు తీర్చలేక వారు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి ఏర్పడుతుంది.



ప్రభుత్వ రుణమాఫీ పథకం అమలు చేస్తున్నప్పటికీ విడతల వారీగా బ్యాంకుల్లో జమ చేయడం వల్ల పెద్దగా ప్రయోజనం ఉండడం లేదు. 55 నుంచి 60 శాతం మంది రైతులు బ్యాంకుల నిబంధనలు భరించలేక ప్రైవేటు వడ్డీ వ్యాపారుల దగ్గర అత్యధిక వడ్డీలు చెల్లించి అప్పులను తీసుకుంటున్న దాఖలాలున్నాయి. ఇకపోతే ధాన్యం కొనుగోళ్లు ఒక ఎత్తయితే తడిసిన ధాన్యం కొనడం మరో ఎత్తు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యంతో రైతులు లబోదిబోమంటున్నా..పాలకులు ఎవరు కూడా పట్టించుకోవడం లేదు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ధాన్యం తడవడంతో పాటు పంటలు చాలావరకు నీటమునుగుతున్నాయి. వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం సకాలంలో రంగంలోకి దిగడంలేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఏటా తడిసిన ధాన్యంతో రైతులు లబోదిబో మంటున్నారు. మరోవైపు ధాన్యం కొనుగోళ్లు చేయాలని రైతులు ఆందోళన చెందుతున్నా ఆదుకునే వారు,సమాధానం చెప్పడం లేదు. ధాన్యం కొనుగోళ్లలో శ్రద్ధ చూపని పాలకులు కిలో రూపాయి బియ్యం విషయంలో ఏ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. మరోవైపు తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వం అందచేస్తున్న కిలో రూపాయి బియ్యం పథకం పక్కదారి పడుతోంది. రూపాయికి కొత్తిమీర కూడా లభించని ఈ రోజుల్లో ఇంకా ఈ పథకాన్నికొనసాగించడం ఆర్థిక భారం తప్ప మరోటి కాదు. ఆర్థిక మందగమనం నేపథ్యంలో అనేక పథకాలను సమీక్షించాల్సి ఉంది. నిరుపేదలకు ఉచిత పథకాలపై సమీక్షించకుంటే తెలుగు రాష్ట్రాల్లో ఆర్థికమాంద్యం కూడా తీవ్ర ప్రభావం చూపగలదు. ప్రజలు చెమటోడ్చి పన్నుల రూపంలో కట్టిన డబ్బులు వృధా పథకాలతో దుబారా చేస్తున్న పథకాలకు చరమగీతం పలకలి. నిజానికి ఈ డబ్బులతో రైతుల వద్ద ఉన్న ధాన్యం కొంటే కొంత ఊరట కలిగేది.

# టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రైవేటు ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలి

## కేంద్ర మంత్రిని కలిసి విజ్ఞప్తి చేసిన ట్రస్మా

## యుడైస్ ఆధారంగా ప్రైవేటు ఉపాధ్యాయులకు ఓటర్లుగా అవకాశం ఇవ్వాలి



హైదరాబాద్, రోమింగ్ న్యూస్: టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రైవేటు ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలి... యుడైస్ ఆధారంగా ప్రైవేటు ఉపాధ్యాయులకు ఓటర్లుగా అవకాశం ఇవ్వాలి... విద్యావ్యాప్తిలో ప్రైవేటు ఉపాధ్యాయులు కీలక భూమిక పోషిస్తున్నారు... ఓటర్లుగా ఎందుకు అవకాశం ఇవ్వరు?! అనే విషయాన్ని కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డికి ట్రస్మా ప్రతినిధుల బృందం వివరించింది. తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల నిర్వహణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాదుల మధుసూదన్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. రానున్న టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు ఓటర్లుగా నమోదు కావలసిన అవసరాన్ని కేంద్ర ఎన్నికల సంఘం మరియు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం దృష్టికి కేంద్ర మంత్రిగా తీసుకెళ్లినట్లయితే ఎంతో మేలు కలుగుతుందని వారు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా వారు, ఉపాధ్యాయులు యూడైఎస్‌ఇం పోర్టల్‌లో నమోదు కావడం మరియు పాఠశాల హాజరు రిజిస్టర్‌లో పేర్ల ప్రాతిపదికనే ఓటు హక్కు కల్పించాలని, ఇతర ప్రమాణాలను నిర్దేశించకుండా ఈ అవకాశం కల్పించాలని మంత్రిని కోరారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు సుమారు 60 శాతం మంది విద్యార్థులకు విద్య అందిస్తూ అద్భుత ఫలితాలు సాధిస్తున్నారు. ఈ ఉపాధ్యాయులకు ఓటు హక్కు లేకపోతే అది ప్రజాస్వామ్య పరిపాలనలో లోపమని ప్రతినిధులు మంత్రితో అభిప్రాయపడ్డారు. ఈ ప్రతినిధి బృందంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. రమేష్ రావు, రాష్ట్ర కోశాధికారి పి. రఘువేందర్ రెడ్డి, రాష్ట్ర సలహాదారు కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి, మరియు భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు బండి లక్ష్మణ్ కూడా పాల్గొన్నారు. ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు ఎన్నికల ప్రక్రియలో న్యాయమైన ప్రాతినిధ్యం లభించాల్సిన అవసరాన్ని వారు మరింత ప్రాధాన్యతతో ప్రస్తావించారు.

# ఒడిషాలో తీరం దాటిన దానా తుఫాన్

## తీరం వెంట 120 కి.మీ వేగంతో గాలులు

## గాలుల ధాటికి పలుచోట్ల నేలకూలిన చెట్లు

## తీరప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలు

విశాఖపట్టణం,అక్టోబర్ 25 : వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన 'దానా' తుపాను తీరం దాటింది. ఒడిశాలోని బిత్తర్‌కనిక జాతీయ పార్క్, ధమ్రా మధ్య గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ పక్రియ ప్రారంభమైనట్లు వాతావరణ శాఖ పేర్కొంది. శుక్రవారం ఉదయం వరకు ఇది కొనసాగి తుపాన్ బలహీనపడనుంది. తుపాను తీరం దాటే సమయంలో భద్రక్, కేంద్రపార జిల్లాల్లో గంటలకు 120 కి.మీ వేగంతో తీవ్రంగా గాలులు వీచాయి. గాలుల ధాటికి పలుచోట్ల చెట్లు నేలకూలాయి. తుపాన్ ప్రభావంతో ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. విద్యా సంస్థలకు శుక్రవారం సెలవు ప్రకటించాలని అధికారులు రెండు రాష్ట్రాలకు సూచించారు. కోల్‌కతా, భువనేశ్వర్ ఎయిర్‌పోర్ట్‌ను గురువారం సాయంత్రం శుక్రవారం 9 గంటల వరకు మూసి ఉంచనున్నారు. రెండు రాష్ట్రాల్లో మొత్తం 400 రైళ్లను రద్దు చేశారు. అధికారులు తుపాను ప్రభావితమయ్యే ప్రాంతాలను నుంచి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే పక్రియ చేపట్టారు. తీవ్ర తుఫాన్ దానా .. శుక్రవారం తెల్లవారు జామున పూరి సమీపంలోని ధమ్రా- హబలి ఖాతి మధ్య ప్రాంతంలో తీరాన్ని దాటింది. దీంతో ఈ ప్రాంతంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. గంటకు వంద నుంచి నూట ఇరవై కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాళ్లు తీరం దాటి సమయంలో వీస్తున్నాయి. ఇప్పుడు పశ్చిమ వాయువ్య దిశగా కదులుతుంది... ఇది క్రమంగా బలహీనపడే అవకాశం ఉంది. ప్రస్తుతం ఉత్తర ఒరిస్సా ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీని ప్రభావంతో ఉత్తరకొస్తా జిల్లాల్లో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. శనివారం ఉత్తర తెలంగాణ జిల్లాల్లో కూడా అక్కడక్కడ వర్షాలు పడడానికి ఆస్కారం ఉంది. ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ మాట్లాడుతూ.. హబాలి ఖాతి నేచర్ క్యాంప్, ధమ్రాకు సమీపంలో తుపాన్ 'దానా' తీరం దాటిందని, రాత్రి 1:30 గంటల నుంచి శుక్రవారం తెల్లవారు జాము 3:30 గంటల మధ్య తీరం దాటిందన్నారు. ల్యాండ్‌ఫాల్ పక్రియ మరో 2-3 గంటల పాటు కొనసాగుతుందని, ఇది పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ మధ్యాహ్నం నుంచి క్రమంగా బలహీన పడుతుందని, ఉత్తరాంధ్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రోణంకి కూర్మనాథ్ సూచించారు. మరోవైపు దానా తుపానుతో రాష్ట్రానికి ముప్పు తప్పింది. తూర్పు మధ్య బంగాళాఖాతంలోని తీవ్ర వాయుగుండం పశ్చిమ వాయవ్యంగా పయనించి బుధవారం నాటికి తుఫాన్‌గా బలపడింది. తరువాత వాయవ్యంగా గంటకు 12 కి.మీ. వేగంతో ప్రయాణిస్తూ రాత్రి 10 గంటలకు ఒడిసాలోని పారాదీప్‌కు 420 కి.మీ, ధామ్రాకు 450 కి.మీ, సాగర్ ద్వీపానికి (పశ్చిమ బెంగాల్) 500 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. దీనికి ఒమన్ దేశం సూచించిన 'దానా' అని పేరు పెట్టారు. తుఫాను వాయవ్యంగా పయనించే క్రమంలో తీవ్ర తుఫాన్‌గా బలపడి ఈరోజు ఉదయానికి వాయవ్య బంగాళాఖాతంలోకి ప్రవేశించింది. ఈ క్రమంలో తీవ్ర తుఫాన్ ఒడిసాలో తీరం దాటిన నేపథ్యంలో ఏపీకి ప్రత్యేకించి ఉత్తరాంధ్రకు ముప్పు తప్పింది. తీరం దాటే సమయంలో ఉత్తరాంధ్రలో పలుచోట్ల చెదురుమదురు వర్షాలు మాత్రమే కురుస్తాయని ఐఎండీ తెలిపింది. ఉత్తరాంధ్ర తీరం వెంబడి బలమైన గాలులు వీస్తున్నందున ఈనెల 26 వరకు మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని విశాఖ తుఫాన్ హెచ్చరిక కేంద్రం హెచ్చరించింది. విశాఖపట్నం, గంగవరం, కాకినాడ, మచిలీపట్నం, నిజాంపట్నం, కృష్ణపట్నం ఓడరేవుల లో రెండో నంబరు హెచ్చరిక ఎగురవేశారు. కళింగపట్నం, భీమునిపట్నం ఓడరేవులకు సమాచారం అందించారు.

# కానుకల రూపంలో శ్రీశైలం మల్లన్న దేవస్థానానికి రూ.2,58,56,737 కోట్ల ఆదాయం

నంద్యాల 25 : నంద్యాల జిల్లా శ్రీశైలం మల్లన్న ఆలయంలో ఉభయ ఆలయాల హుండీ లెక్కింపు నిర్వహించారు. శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవార్ల ఉభయ ఆలయాలు, పరివార దేవాలయాల హుండీ లెక్కింపు నిర్వహించారు. చంద్రవతి కళ్యాణ మండపంలో పకడ్బందీగా ఈ లెక్కింపు నిర్వహించగా శ్రీశైలం మల్లన్న దేవస్థానానికి రూ.2,58,56,737 కోట్ల నగదు ఆదాయంగా లభించిందని ఇంఛార్జి ఈవో చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ ఆదాయాన్ని గత 28 రోజులులో శ్రీ స్వామి అమ్మవార్లకు భక్తులు నగదును కానుకల రూపంలో సమర్పించినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. ఈ హుండీ లెక్కింపులో నగదుతో పాటు 379 గ్రాముల 500 మిల్లి గ్రాములు బంగారం అలానే వెండి 8 కేజీల 30 గ్రాములు లభించగా, నగదు బంగారుతో పాటు 1093 యూఏఈ దిర్హమ్స్, 21 యుఎస్‌ఏ డాలర్లు, 215 మలేషియా రింగిట్స్, 10 మౌరీటియస్ రూపాయలు, కెనడా డాలర్లు 20 యుకే పౌండ్సు, మాల్దీవ్స్ రుఫీయాస్ 10,ఈరోస్ 102- సింగపూర్ డాలర్లు, 25 ఈ హుండీ లెక్కింపులో లభించాయని ఆలయ ఇంఛార్జి ఈవో చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. పటిష్టమైన నిఘా నేత్రాల మధ్య ఆలయ ఇంఛార్జి ఈవో చంద్రశేఖర్ రెడ్డి పర్యవేక్షణలో హుండీ లెక్కింపు జరగగా లెక్కింపులో దేవస్థానం అన్ని విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సిజెఐగా జస్టిస్ ఖన్నా 11న ప్రమాణం

## ఆరు నెలలపాటు పదవిలో కొనసాగున్న ఖన్నా

న్యూఢిల్లీ,అక్టోబర్ 25 : భారత సుప్రీం తదుపరి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నియామకానికి కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఆమోదం తెలిపింది. ఆయన ఈ నెల 11న బాధ్యతలు చేపడతారు. కేవలంఆరు నెలలు మా÷-తరమే పదవిలో కొనసాగుతారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయమూర్తిగా పనిచేస్తున్న జస్టిస్ ఖన్నా, ప్రస్తుత సిజెఐ చంద్రచూడ్ పదవీ విరమణ తర్వాత నవంబర్ 11న ఆ పదవిని చేపట్టనున్నారు. జస్టిస్ చంద్రచూడ్ ఇప్పటికే జస్టిస్ ఖన్నా పేరును తుదిపరి ప్రధాన న్యాయమూర్తి పదవికి సిఫార్సు చేశారు. ప్రస్తుత న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ 65 ఏళ్ల వయసులో పదవీ విరమణ చేసిన ఒక రోజు తర్వాత, నవంబర్ 11న జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. జస్టిస్ చంద్రచూడ్ నవంబర్ 8, 2022న సీజేఐగా బాధ్యతలు స్వీకరించారు. జస్టిస్ ఖన్నా నియామకానికి ప్రభుత్వ ఆమోదాన్ని ధృవీకరిస్తూ, కేంద్ర న్యాయ శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ ఎక్స్ ద్వారా ఈ విషయాన్ని ప్రకటించారు. జస్టిస్ ఖన్నా 183 రోజులు మాత్రమే సీజేఐ ఉండనున్నారు. అంటే ఆయన కేవలం ఆరు నెలలు మాత్రమే ఈ పదవిలో ఉంటారన్నమాట. అతను మే 13, 2025న పదవీ విరమణ చేయనున్నారు. మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి హన్స్ రాజ్ ఖన్నా మేనల్లుడు జస్టిస్ సంజీవ్ ఖన్నా జబల్‌పూర్ కేసులో ఇచ్చిన తీర్పుతో ఆయన ప్రసిద్ధి చెందాడు.

# అప్పుల బాధతో టెక్కీ ఆత్మహత్య

హైదరాబాద్,అక్టోబర్ 25 : అప్పుల బాధతో ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ భవనం పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన గురువారం కోకాపేటలో చోటుచేసుకుంది. నార్సింగి ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని తణుకు పట్టణానికి చెందిన నాగ ప్రభాకర్ (27) గచ్చిబౌలిలోని హాస్టల్‌లో ఉంటూ కోకాపేటలోని ఓ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. కొంతకాలంగా అప్పుల్లో కూరుకుపోయి ఇబ్బందులు పడుతున్నాడు. ఈ క్రమంలో కోకాపేటలోని విరూపాక్ష మెన్స్ హాస్టల్ 7వ అంతస్తు పైనుంచి కిందికి దూకి బలవన్మరణానికి పాల్పడ్డాడు. నాగ ప్రభాకర్ కోకాపేటలోని ఈ హాస్టల్ భవనానికి ఎందుకు వచ్చాడో అంతుచిక్కని ప్రశ్నగా మారింది. సికింద్రాబాద్‌లో ఉంటున్న సోదరి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శనివారం 26
అక్టోబర్ 2024





# నగరంలో మరోసారి భారీగా డ్రగ్స్ పట్టివేత

**రూ.25 లక్షలు విలువ చేసే డ్రగ్స్ స్వాధీనం**

**బెంగళూరు, గోవా నుంచి మాదకద్రవ్యాల సరఫరా**

**నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ వెల్లడి**



హైదరాబాద్,అక్టోబర్ 25 : భాగ్యనగరంలో మరోసారి భారీగా డ్రగ్స్ పట్టుబడింది. దాదాపు రూ.25 లక్షలు విలువ చేసే డ్రగ్స్‌ను పోలీసులు పట్టుకున్నారు. అలాగే ఇంటర్నేషనల్ ఫడ్లర్, అంతర్రాష్ట్ర ఫడ్లర్‌ను కూడా పోలీసులు అదుపులోకి తీసుకుంది. రెండు ప్రాంతాల్లో భారీగా డ్రగ్స్‌ను పట్టుకున్నారు. భారీగా డ్రగ్స్ పట్టుబడటంపై శుక్రవారం సీపీ సీవీ ఆనంద్ మీడియాకు వివరాలు వెల్లడించారు. మాదక ద్రవ్యాలపై హైదరాబద్ పోలీసుల పోరు కొనసాగుతుందని సీపీ స్పష్టం చేశారు. గత నెల రోజుల్లో నార్కోటిక్ పని తీరుపై సమీక్ష చేసి బలోపేతం చేశామన్నారు. డ్రగ్స్ ముఠాలను అదుపు చేయాలని ఆదేశాలు ఇచ్చామని.. సింథటిక్ డ్రగ్స్ బెంగళూరు, గోవా నుంచి సరఫరా అవుతాయని... న్యాచురల్ డ్రగ్స్ ఒరిస్సా, ఛత్తీస్గఢ్, ఏపీ నుంచి సరఫరా అవుతున్నాయని వెల్లడించారు. బెంగళూర్‌పై ముందుగా దృష్టి పెట్టామని.. ఇందులో రెండు ముఠాలను హెచ్ న్యూ పట్టుకుందని తెలిపారు. వీళ్ళు అందరూ కూడా ఆఫ్రికా దేశానికి చెందినవారన్నారు. మొదటి గ్యాంగ్ లో సుడాన్ దేశస్థులు ఇద్దరు ఉన్నారని తెలిపారు. అబ్దుల్ రెహమాన్ నగరంలో కీలకంగా ఉంటూ లోకల్‌గా డ్రగ్స్ డెలివరీ బాయ్‌లాగా వ్యవహరిస్తున్నాడన్నారు. 2014 లో హైదరాబాదుకు స్టూడెంట్ వీసాపై వచ్చాడని.. అప్పటి నుంచి నగరానికి వస్తూ పోతూ ఉన్నాడన్నారు. గత రెండు సవత్సరాల క్రితం నగరానికి వచ్చి టోలిచౌకీలో ఉంటున్నాడని తెలిపారు. వీసా గడువు ముగిసిన కూడా టోలిచౌకిలో ఉంటున్నాడన్నారు. బెంగళూర్ నుంచి ఖుర్బా అనే సప్లయర్ డ్రగ్స్ ఆర్డర్ తీసుకుంటాడని.. అతనిపై ఇంకా హోల్ సేల్ సప్లయర్స్ ఉన్నారని.. వారిని కూడా త్వరలో అరెస్టు చేస్తామని చెప్పారు. రొమేనియా, టాంజానియా, కేరళ , నైజీరియాకు చెందిన మెయిన్ సప్లయర్‌లు ఉన్నారని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా బెంగళూరులో ఖుర్బా డ్రగ్స్ ఆర్డర్లు స్వీకరిస్తాడన్నారు. హానిన్ అనే వ్యక్తికి డెలివరీ చేయాల్సిన అడ్రస్ చేరవేస్తాడని.. హనిన్ ఇచ్చిన అడ్రస్‌కు రెహమాన్ వెళ్లి డ్రగ్స్ సరఫరా చేస్తాడన్నారు. ఒకరికొకరు కలుసుకోకుండా డ్రగ్స్ సప్లై చేస్తున్నారన్నారు. ఖుర్బాకు నేర చరిత్ర ఉంది. రెహమాన్ ఆపిల్ ఫోన్ సీజ్ చేశాం.. అందులో చాలా వివరాలు ఉన్నాయి. వినియోగదారుల వివరాలు కూడా వచ్చాయి. వారిని త్వరలో అదుపులోకి తీసుకుంటాం. వారి వద్ద నుంచి సమాచారం సేకరిస్తాం... అవసరం అయితే అరెస్ట్ చేస్తాం అని సీపీ స్పష్టం చేశారు. ఇక రెండవ కేసులో కూడా బెంగళూరుకు సంబంధాలు ఉన్నాయి. ఇమ్రాన్ అనే వ్యక్తి బంజారాహిల్స్ ఉంటాడు. మత్తు పదార్థాలకు చిన్నప్పటి నుంచి అలవాటు పడ్డాడు. ఫిబ్రవరిలో యాష్ ఆయిల్ సరఫరా చేస్తూ పట్టుబడ్డాడు. జైలుకు వెళ్లి ఇటీవల తిరిగి వచ్చాడు.. ఎండీఎంఏ డ్రగ్స్ సప్లై చేస్తూ పెట్టుబడ్డాడు. ఇమ్రాన్ బెంగళూరుకు వెళ్లి ఓ నైజీరియన్‌తో డ్రగ్స్ సేకరిస్తాడు. డెడ్ డ్రాప్ ద్వారా నందకుమర్ అనే వ్యక్తి నుంచి డ్రగ్స్ సేకరిస్తారు. నంద కుమార్‌ను కూడా అరెస్ట్ చేశాం. నైజీరియన్‌తో పాటు నవీన్ అనే కేరళకు చెందిన వ్యక్తి నుంచి కూడా ఇమ్రాన్ డ్రగ్స్ సేకరిస్తాడు . బెంగళూరులో ఉన్న నైజీరియన్‌ను అరెస్టు చేస్తాం. క్యాష్ ఆన్ డెలివరి డెడ్ డ్రాప్ ద్వారా పేమెంట్ తీసుకుని డ్రగ్స్ సరఫరా చేస్తారని సివి ఆనంద్ తెలిపారు. వినియోగదారుల వివరాలు ఉన్నాయి. వారిని కూడా అదుపులో తీసుకుంటాం. వారి ద్వారా మిగతా కన్స్యూమర్ల వివరాలు కూడా సేకరిస్తాం. నిందితులు డెడ్ డ్రాప్ అండ్ కాంటాక్ట్ లెస్ పద్ధతి ద్వారా డ్రగ్స్ సప్లై చేస్తున్నారు. సోషల్ మీడియా స్నాప్ చాట్ ద్వారా డ్రగ్స్ ఆర్డర్స్ తీసుకుంటున్నారు. డ్రగ్స్ ఆర్డర్స్ ఏ పద్ధతిలో తీసుకున్న మేము గుర్తిస్తాం. మ్యూల్ అకౌంట్ల ద్వారా ఆర్థిక లావాదేవీలు కొనసాగుతున్నట్టు గుర్తించాం. మెయిన్ సప్లయర్లు అందరూ ఫేక్ ఐడెంటీలతో బెంగళూరులో ఉంటున్నారు. ఒరిస్సాలో హ్యాష్ ఆయిల్ తయారు చేస్తున్న ప్రాంతాన్ని గుర్తించాం. ఏపీ పోలీసుల సహకారంతో జాయింట్ ఆపరేషన్ నిర్వహిస్తాం. పట్టుపడ్డ వారిలో సంపన్నుల కుమారులు కూడా ఉన్నారని సీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు. ఒకేసారి పెద్ద మొత్తంలో డబ్బు సంపాదించాలనే అత్యాశతో చాలా మంది డ్రగ్స్‌ను సరఫరా చేస్తూ పోలీసులకు చిక్కుతున్నారు. అనేక సార్లు యువకులు, స్టూడెంట్స్ కూడా డ్రగ్స్ సరఫరా చేస్తూ పట్టుబడిన సందర్భాలు ఎన్నో. విలాసవంతమైన జీవితం గడపాలని, అతి తక్కువ కాలంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే అత్యాశతో యువత ఈ దారిని ఎంచుకున్నట్లు సమాచారం. వారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు కౌన్సిలింగ్ ఇస్తున్నారు. అయితే

తాజాగా మరోసారి భాగ్యనగరంలో భారీగా డ్రగ్స్ పట్టుబడింది. లోకల్ పోలీసులతో కలిసి హెచ్ న్యూ పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించి భారీగా డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇంటర్నేషనల్ డ్రగ్ ఫెడ్లర్‌తో పాటు అంతర్రాష్ట్ర డ్రగ్ ఫెడ్లర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హుమయూన్‌నగర్, హెచ్ న్యూ పోలీసుల జాయింట్ ఆపరేషన్‌లో భారీగా డ్రగ్స్ పట్టుబడింది. విదేశీ డ్రగ్ పెడ్లర్ నుంచి 50 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. అలాగే కంచన్‌బాగ్ పోలీసులకు మరో అంతర్రాష్ట్ర డ్రగ్ ఫెడ్లర్ చిక్కాడు. అతని వద్ద నుంచి 80 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. దాదాపు 25 లక్షల విలువ చేసే డ్రగ్స్‌ను హైదరాబాద్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# ఎనుమాముల మార్కెట్లో పత్తి రైతుల ఆందోళన

వరంగల్,అక్టోబర్25 : వరంగల్ జిల్లాలో పత్తి రైతులు ఆందోళన బాటపట్టారు. ఆరుగాలం శ్రమించి పంటలు గిట్టుబాటు ధరలు కల్పించడంలేదని కడుపు మండిన రైతన్నలు ఉద్యమ బాట పట్టారు. పత్తి ధర తగ్గించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసన చేపట్టారు. వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో పత్తి ధర తగ్గిందని రైతులు ఆందోళనకు దిగారు. మార్కెట్‌లోని ఖరీదుదారులు పత్తికి తక్కువ ధర నిర్ణయిస్తున్నారని ఆరోపిస్తున్నారు. దీంతో మార్కెట్‌లో పత్తి కొనుగోళ్లు నిలిచిపోయాయి. మార్కెట్ కార్యదర్శి నిర్మల రైతు సంఘాల ప్రతినిధులు, ఖరీదుదారులతో చర్చలు జరుపుతున్నారు.

# కరెంటే ఛార్జీలే తెలంగాణ ఉద్యమ పునాది

మొదటి పేజీ తరువాయి

బహిరంగ సభలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. నా నియోజకవర్గంలోని సెస్ అనేది చాలా ప్రతిష్టాత్మక సంస్థ అని కేటీఆర్ తెలిపారు. దేశంలో సహకార రంగంలో ఉన్న చాలా తక్కువ విద్యుత్ సంస్థల్లో సెస్ ఒక్కటి అని చెప్పారు. మా నేతృత్వంలోని ఇక్కడి సెస్ పాలక వర్గం బ్రహ్మాండంగా పనిచేస్తోందని అన్నారు. డిస్కంలతో పోల్చితే మా సెస్ పనితీరు 100 శాతం మెరుగు అని గర్వంగా చెబుతున్నా అని అన్నారు. గతంలో సెస్ ను రాష్ట్ర ప్రభుత్వంలోని సంస్థల్లో కలపాలని ప్రయత్నిస్తే ఇక్కడి ప్రాంత వాసులు వ్యతిరేకించారని గుర్తుచేశారు. వ్యవసాయ విద్యుత్‌ను 5 నుంచి 7.5 హెచ్‌పీకి పెంచాలని.. 7.5 హెచ్‌పీకి సబ్సిడీ ఇవ్వాలని కోరారు.గతంలో ఎన్‌పీసీడీఎల్ సగటు ధర నిర్ణయించేదని.. కానీ ఆ తర్వాత బల్క్ సప్లయ్ టారిఫ్ ఆధారంగా నిర్ణయిస్తోందని.. సర్ ఛార్జీ కూడా అమలు చేస్తున్నారని తెలిపారు. సెస్ ను కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పరిపుష్టమైన సబ్సిడీ ఇస్తూ ఎప్పటికప్పుడు ఆ డబ్బు ప్రభుత్వం నుంచి సంస్థకు వచ్చే విధంగా గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాంత శాసనసభ్యునిగా నేతన్నల సమస్యలు తెలిసిన వ్యక్తిగా మిమ్మల్ని విజ్ఞప్తి చేస్తున్నా అని అన్నారు. తెలంగాణ ఏర్పడిన నాడు మనం తీవ్రమైన విద్యుత్ కొరతతో ఉన్నామని కేటీఆర్ అన్నారు. పారిశ్రామికవేత్తలు పవర్ హాలిడేస్ వద్దని ఇందిరా పార్క్ వద్ద ధర్నాలకు దిగిన పరిస్థితి ఉండేదని.. మరోవైపు రైతులు కరెంట్ లేక తీవ్ర నిరాశలో ఉన్న పరిస్థితి ఉందని గుర్తు చేశారు. సిరిసిల్లలో కూడా పవర్ లూమ్ పరిశ్రమ కరెంట్‌తోనే ముడిపడి ఉందన్నారు. ఇక్కడ కూడా కరెంట్ లేక ఎంతో మంది నేతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేశారు. తెలంగాణ అభివృద్ధికి సంబంధించి ప్రతి మనిషికి విద్యుత్‌తో విడదీయరాని సంబంధం ఉందని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయాలు పదేళ్ల పాటు విద్యుత్ సంస్థలకు స్వర్ణయుగంగా మారిందని కేటీఆర్ అన్నారు. కానీ కాంగ్రెస్ వచ్చిన 10 నెలల్లోనే కరెంట్ కోతలు మొదలయ్యాయని తెలిపారు. దానికి తోడు ఇప్పుడు కరెంట్ ఛార్జీల వాతలు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పాలకులకు విజన్ ఉంటే.. సంపద పెంచి పేదలకు పంచాలి.. కానీ.. ప్రజలపై కరెంట్ చార్జీల భారం మోపి.. సంపద పెంచుకోవాలనే ఆలోచన చేయటం దుర్మార్గమని అన్నారు. డిస్కమ్ లంటే డిస్ట్రిబ్యూషన్ సంస్థలే తప్ప ఖజానాకు కంట్రిబ్యూషన్ చేసే కంపెనీలు కాదని సూచించారు. విద్యుత్ అంటే వ్యాపారం కాదు.. రాష్ట్ర ప్రగతిని పరుగులు పెట్టించే రథచక్రమని అన్నారు. విద్యుత్ సంస్థల బలోపేతం కోసం చేసే ఖర్చు భారం కాదని.. అది ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. అదనపు ఆదాయం కోసం.. 18 వేల కోట్ల అదనపు భారం మోపాలన్న కాంగ్రెస్ సర్కారు ఆలోచనే ప్రజా వ్యతిరేకమైనదని విమర్శించారు. విద్యుత్ సంస్థలు ప్రతిపాదించిన చార్జీలను నిర్ద్వంద్వంగా తిరస్కరించాలని కోరారు. వివిధ కారణాలు చెప్పి 963 కోట్లు అప్ ఛార్జీలను ప్రజలపై భారం వేయాలనుకోవటం సరికాదని హితవు పలికారు. ఈ ఆర్థిక సంవత్సరానికి కూడా తక్షణం రూ. 12 వందల కోట్లు పెంచుకోవటంతో పాటు డిస్కంలు చేసిన 9 ప్రతిపాదనలు తిరస్కరించాలని విజ్ఞప్తి



చేశారు. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు పదేళ్ల పాటు రాష్ట్ర ప్రజల మీద ఒక్క రూపాయి భారం వేయలేదని కేటీఆర్ గుర్తుచేశారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంట్, మిషన్ భగీరథ లాంటి ప్రాజెక్ట్ ఉచితంగా నీళ్లు ఇచ్చినప్పటికీ ఒక్క రూపాయి భారం వేయలేదని అన్నారు. ఇప్పుడు డిస్కంలు చేసిన ప్రతిపాదన పేద, మధ్య తరగతి ప్రజల నడ్డి విరిచేలా ఉందని విమర్శించారు. ఈ ప్రతిపాదనను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. 11కేవీ, 33కేవీ, 220 కేవీ కింద నడిచే పరిశ్రమలకు సంబంధించి అన్నింటిన ఒకే కేటగిరీ లోకి తీసుకురావడం అసంబద్ధమని తెలిపారు. అదానీ ఒక ఫ్యాక్టరీ పెడితే వారికి వర్తించే కేటగిరీనే మా సిరిసిల్లలో సాంచాలు నడిపే పరిశ్రమకు ఉంచాలనుకోవటం హేతుబద్ధమైన నిర్ణయం కాదని అన్నారు. పరిశ్రమలకు సంబంధించి కరెంట్ ను అన్నింటిని ఒకే గాటున కట్టడమంటే సూక్ష్మ చిన్న, మధ్య పరిశ్రమలకు ఉరి వేస్తున్నట్లే అని అన్నారు. ఈ విధమైన కుట్ర చేస్తూ చిన్న పరిశ్రమలకు రాయితీ ఇవ్వకుండా ఉండే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికే ప్రభుత్వ అసంబద్ధ నిర్ణయాలతో రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి కుంటు పడిందని.. చాలా పరిశ్రమలు తరలిపోతున్నాయని తెలిపారు. ఇంకా ఛార్జీలు పెంచితే పరిశ్రమలకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. కుటీర పరిశ్రమలు, చిన్న పరిశ్రమలు బేంబేలెత్తిపోతాయని తెలిపారు. కుటీర, చిన్న, పెద్ద పరిశ్రమలను మనం కాపాడుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. డిస్కంలు చేసిన ప్రతిపాదనలకు వాస్తవ పరిస్థితులకు పొంతన లేదని అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం 12 వందల కోట్లు భరించిందని.. ఈ ప్రభుత్వం ఎందుకు భరించదని కేటీఆర్ ప్రశ్నించారు. మోటార్లకు మీటర్లు పెట్టాలని కేంద్రం ఒత్తిడి తెచ్చినా తాము అంగీకరించలేదని తెలిపారు. 10 హెచ్ పీ వరకు సిరిసిల్ల నేతన్నలకు సబ్సిడీ ఇచ్చామన్నారు. నాయి

బ్రహ్మణులు, రజకులకు, ఎస్సీ, ఎస్టీ లకు ఉచిత విద్యుత్ ఇచ్చే ప్రయత్నం చేశామని తెలిపారు. పదినెలలకే ఎందుకు ఛార్జీలు పెంచే ప్రయత్నం చేస్తున్నారని నిలదీశారు.

### దద్దమ్మ పాలనలో ధర్నాలతో దద్దరిల్లుతున్న రాష్ట్రం

### అన్ని వర్గాల్లోనూ తీవ్ర వ్యతిరేకత వస్తోంది

### ఎక్స్ వేదికగా కెటిఆర్ విమర్శలు

దద్దమ్మ పాలనలో ధర్నాలతో తెలంగాణ రాష్ట్రం దద్దరిల్లుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు విమర్శించారు. ఈమేరకు ఎక్స్‌లో కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. దిక్కుమాలిన పాలనలో ప్రజల జీవితాలు దిక్కుమొక్కు లేకుండా పోయాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. అలంపూర్ నుంచి మొదలు పెడితే ఆదిలాబాద్ వరకు.. గ్రామ సచివాలయం నుంచి మొదలు రాష్ట్ర సచివాలయం వరకు.. రైతు నుంచి మొదలు రైస్ మిల్లర్ల వరకు.. కార్మికుని నుంచి మొదలు కాంట్రాక్టర్ల వరకు.. టీచర్ల నుంచి మొదలు పోలీస్ కుటుంబాల వరకు.. అవ్వాతాతల నుంచి మొదలు ఆడబిడ్డల వరకు.. విద్యార్థుల నుంచి మొదలు విద్యావంతుల వరకు.. నిరుద్యోగుల నుంచి మొదలు ఉద్యోగుల వరకు..కాంగ్రెస్ ప్రజాపతినిధుల నుంచి మొదలు ప్రతిపక్ష నాయకుల వరకు... ఒక్కరా ఇద్దరా.. ముగ్గురా మూలకున్నా ముసలవ్వ మొదలు బడిపిల్లల దాక ధర్నాలు నిరసనలు చేస్తున్నారని చెప్పారు. జనం నోటా ఆడా ఇడా అంతటా ఒకేటే స్లోగన్ వద్దురా నాయన కాంగ్రెస్ పాలన అని విమర్శించారు. ముందు దగా-వెనక దగా.. కుడి ఎడమల దగా .. దగా.. కాంగ్రెస్ వచ్చింది-కష్టాలు తెచ్చిందని కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అక్రమాలకు పాల్పడిన నేతల అరెస్టులు తప్పవని, త్వరలోనే బాంబులు పేలతాయంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి (ఓతినితిబబిుస ఖనీనిణబ్గీ÷బితి ÷ూసతినితిలజీబ ఖీ।టటా) చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్టాం÷-రగ్ కౌంటర్ ఇచ్చారు. ఎలాంటి బాంబులకు భయపడేది లేదని తేల్చిచెప్పారు. చంద్రబాబు, వైఎస్ఆర్ వంటి వారితోనే పోరాటం చేశామని.. మీరో లెక్కా అంటూ విరుచుకుపడ్డారు. పొంగులేటి బాంబులు తుస్సే అంటూ మాజీ మంత్రి వ్యాఖ్యలు చేశారు.

# భారత్, చైనాల మధ్య కుదిరిన సయోధ్య

**సరిహద్దు వెంబడి బలగాల ఉపసంహరణ**

**వెనక్కి వెళుతున్న ఇరు దేశాల బలగాలు**

న్యూఢిల్లీ,అక్టోబర్25 : భారత్, చైనాల మధ్య వాస్తవాధీన రేఖ వెంబడి గత నాలుగేళ్లుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు ముగింపు పలికేలా ఇటీవల ఇరుదేశాల మధ్య కీలక ఒప్పందం జరిగింది. ఇది చర్చలకు ఉన్న బలమని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించారు. అందుకు అనుగుణంగానే సరిహద్దుల్లో బలగాల ఉపసంహరణ పక్రియ తాజాగా మొదలైంది. తూర్పు లద్దాఖ్ సెక్టార్‌లోని రెండు కీలకప్రాంతాలైన డెమ్చోక్, డెస్పాంగ్ నుంచి రెండు దేశాల బలగాలు వెనక్కి మరలుతున్నట్లు భారత రక్షణశాఖ అధికారులు శుక్రవారం వెల్లడించారు. ఒప్పందం ప్రకారం.. ఈ ప్రాంతంలోని సైనిక సామగ్రి, ఇతర పరికరాలను భారత బలగాలు వెనక్కి తీసుకొస్తున్నట్లు ఆ అధికారులు పేర్కొన్నారు. ఇక్కడి టెంట్లు, తాత్కాలిక నిర్మాణాలను కూడా ఇరుదేశాల బలగాలు తొలగిస్తున్నట్లు వెల్లడించారు. చార్డింగ్ లా పాస్‌కు సమీపంలోని నదికి పశ్చిమదిశగా భారత బలగాలు, తూర్పు దిశగా చైనా బలగాలు వెనక్కివెళ్తున్నట్లు పేర్కొన్నారు. ఈప్రాంతాల్లో సరిహద్దులకు ఇరువైపులా దాదాపు 10-12 తాత్కాలిక నిర్మాణాలు, 12 టెంట్లు ఉన్నట్లు తెలుస్తోంది. బలగాల ఉపసంహరణ పక్రియంతా పూర్తయిన తర్వాత మరో 4-5 రోజుల్లో డెస్పాంగ్, డెమ్చోక్ ప్రాంతాల్లో పెట్రోలింగ్‌ను పునరుద్ధరించనున్నట్లు సమాచారం. వాస్తవాధీన రేఖ వెంబడి గస్తీ పునఃప్రారంభంపై ఇరుదేశాల మధ్య ఇటీవల ఒప్పందం కుదిరింది. దీనిప్రకారం.. 2020 గల్వాన్ ఘర్షణలకు ముందు నాటి యథాస్థితి ఎల్‌ఏసీ వెంబడి కొనసాగనుంది. ఇరుదేశాల సైనికులు 2020లో గస్తీ నిర్వహించిన పెట్రోలింగ్ పాయింట్లకు స్వేచ్ఛగా వెళ్లొచ్చు. ఇటీవల జరిగిన బ్రిక్స్ సదస్సులో ఈ ఒప్పందాన్ని ఇరుదేశాల నేతలు మోదీ, జిన్‌పింగ్ ధ్రువీకరించారు. 2020 జూన్ 15న తూర్పు లద్దాఖ్‌లోని గల్వాన్ లోయలో భారత్-చైనా సైనికుల మధ్య జరిగిన తీవ్ర ఘర్షణ ఉద్రిక్త పరిస్థితులకు దారితీసింది. ఈ ఘర్షణలో తెలంగాణకు చెందిన కర్నల్ సంతోష్‌బాబు సహా 20 మంది భారత సైనికులు వీరమరణం పొందారు. చైనా కూడా భారీగా సైనికులను కోల్పోయింది. కానీ ఆ సంఖ్యను వెల్లడించలేదు. చాలా నెలల తర్వాత ఐదుగురు చనిపోయినట్లు అధికారికంగా అంగీకరించింది. ఈ ఘర్షణల నేపథ్యంలో ఇరుదేశాలు ఎల్‌ఏసీ వెంబడి భారీస్థాయిలో బలగాలను మోహరించాయి. అప్పటినుంచి రెండుదేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆ తర్వాత ప్రతిష్టంభనను తొలగించేందుకు ఇరుదేశాల మధ్య పలుమార్లు దౌత్య, కమాండర్ స్థాయి చర్చలు జరిగాయి. వాటి ఫలితంగా ఇప్పటికే కొన్ని ప్రాంతాల నుంచి బలగాలను ఉపసంహరించగా.. ఘర్షణల కేంద్రమైన డెమ్చోక్, డెస్పాంగ్ వద్ద మాత్రం బలగాలు కొనసాగుతూ వచ్చాయి.

# గంగారెడ్డి హత్యలో ఎమ్మెల్యే సంజయ్

**జీవన్ రెడ్డి ఆరోపణలు పట్టించుకోని సిఎం**

**మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి**



హైదరాబాద్,అక్టోబర్25 : మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి అడ్డు వస్తున్నాడని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అనుచరుడు గంగారెడ్డిని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ లేకుండా చేశారని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆరోపించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కోసం నారాయణ రెడ్డి పేరును ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ప్రపోజ్ చేశాడని.. జీవన్ రెడ్డి ఏమో గంగారెడ్డి పేరును పంపించారని తెలిపారు. దీంతో గంగారెడ్డిని లేకుండా చేస్తే మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి ఎవరూ అడ్డు ఉండరని భావించి అతన్ని జగిత్యాల ఎమ్మెల్యే లేకుండా చేశారని అన్నారు. గంగారెడ్డిని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హత్య చేయించాడని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చెబుతున్నారని పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. స్వయంగా ఎమ్మెల్సీ చెబుతున్నప్పటికీ పోలీసులు ఎందుకు కేసు నమోదు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్యేపై హత్యకేసు నమోదు చేయాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తోందని అన్నారు. బీఆర్ఎస్ పేరుతో గెలిచి కాంగ్రెస్ కండువా కప్పుకున్న వారికి సిగ్గు అనిపించడం లేదా అని మండిపడ్డారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శనివారం 26
అక్టోబర్ 2024





# పొంగులేటి బాంబుల వ్యాఖ్యలపై కెటిఆర్ స్పందన

## ఎలాంటి బాంబులకైనా భయపడేది లేదని వ్యాఖ్య

రాజన్నసిరిసిల్ల, అక్టోబర్25 : దీపావళికి ముందే బాంబులు పేలుతాయన్న మంత్రి పొంగులేటి వయాఖ్యలపై స్పందించిన కేటీఆర్.. ఎవ్వరూ దీనికి భయపడరని అన్నారు. అయన పై జరిగిన ఈడి రైట్స్ కావచ్చని ఎద్దేవా చేశారు. లేదా సిఎ రేవంత్ రెడ్డి బావమర్దికి సంబంధించిన కేసులు కావన్నారు.

ఎం చేస్తారో చేసుకోండని చెప్పారు. ఈ చిట్టి నాయుడు ఏం చేస్తాడని, చిల్లర కేసు పెట్టి జైలుకి పంపిస్తారు కావచ్చు అంతే అన్నారు. నిజమైన బాంబులకే భయపడలేదు, గీ సుతిల్ బాంబులకు భయపడతానా అని చెప్పారు. జగిత్యాల ఎంఎల్ఏ సంజయ్‌పై ఫైయ్యారు. ఆయనో రాజకీయ వ్యభిచారని విమర్శించారు. జగిత్యాలలో కాంగ్రెస్ నాయకులే ఒకరినొకరు చంపుకుంటున్నారని చెప్పారు. ప్రధాని మోదీ నాయకత్వంలో సీఎం రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అక్రమాలకు పాల్పడిన నేతల అరెస్టులు తప్పవని, త్వరలోనే బాంబులు పేలతాయంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేసిన కౌంటర్



ఇచ్చారు. ఎలాంటి బాంబులకు భయపడేది లేదని తేల్చిచెప్పారు. చంద్రబాబు, వైఎస్ఆర్ వంటి వారితోనే పోరాటం చేశామని.. మీరో లెక్కా అంటూ విరుచుకుపడ్డారు. పొంగులేటి బాంబులు తుస్సే అంటూ మాజీ మంత్రి వ్యాఖ్యలు చేశారు. ఏం పీక్కుంటారో పీక్కోండి.. నీ బాంబులకు భయపడలేదు. కేసులకు భయపడేది లేదు. మేం ఒరిజినల్ బాంబులకే భయపడలేదు. దొంగ కేసులు పెడితే పెట్టుకో. నీ ఈడీ కేసులు, మోడీ కాళ్ళు మొక్కిన బాంబుల గురించి చెప్పు. చంద్రబాబు, వైస్సార్‌తోనే కొట్లాడినం.. ఈ చిట్టి నాయుడు ఓ లెక్కనా. అడ్డమైన కేసులు పెట్టి జైలుకు పంపితే పంపు.. ఆర్ఆర్ టాక్స్‌లపై మేం వచ్చాక లెక్క తెలుస్తాం. సీఎం రేవంత్ బామ్మర్ది, పొంగులేటి బాగోతాలు అన్నీ బయటకు తీస్తాం. చావుకు మేం భయపడం అంటూ కేటీఆర్ స్పష్టం చేశారు. శుక్రవారం సిరిసిల్లలో ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ బహిరంగ విచారణకు ఎమ్మెల్యే కేటీఆర్, ఎమ్మెల్సీ ఎల్. రమణ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. సియోల్ పర్యటనలో ఉన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వంలో అక్రమాలకు పాల్పడిన నేతలు అరెస్ట్ అవడం పక్కా అని తెలిపారు. గత సర్కారులో కీలక నేతలను నవంబరు 1 నుంచి 8 వరకు అందరినీ అరెస్టు చేస్తామని ప్రకటించారు. త్వరలోనే బాంబులు పేలతాయన్నారు. గత ప్రభుత్వంలో అక్రమాలకు పాల్పడిన ప్రముఖులకు సంబంధించిన ఫైళ్లు సిద్ధం అయ్యాయన్నారు. కుంభకోణాల్లో ఏదో ఒకటి దీపావళిలోపే టపాసులా పేలుతుందన్నారు. ఈనెల 26 లోపే కొన్ని బాంబులు పడతాయని మీడియా ప్రతినిధులతో చెప్పారు. అన్నింటికీ పక్కా ఆధారాలున్నాయని, ఎవరినీ వదిలిపెట్టబోమని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

# గజనీల్లా మారిన కెసిఆర్ కుటుంబం

## ఓటమితో అబద్దాల ప్రచారంలో ముందు

### స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఘాటు విమర్శలు



వికారాబాద్,అక్టోబర్ 25 : అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో ఓటమితో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కుటుంబం గజినీలా మారిందని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విమర్శించారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో శుక్రవారం జరిగిన ప్రజా పాలన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ.. 'ఓటమి దెబ్బతో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు గజినీలా మారిపోయారు. వాళ్లు చేసిన తప్పుల్ని మర్చిపోయి నిత్యం అబద్దాలు మాట్లాడుతున్నారు. గజినీ సినిమాలో హీరో మాదిరి వాళ్ల ప్రవర్తన ఉంది. బీఆర్ఎస్ పదేళ్లలో ఎన్నడూ రేషన్ కార్డులు ఇవ్వలేదు. కానీ ఇచ్చామని కేసీఆర్ కుటుంబ సభ్యులు ప్రచారం చేసుకుంటున్నారు. దామగుండంలో నేవీ రాడార్‌కు భూమి కేటాయించింది కేసీఆర్ ప్రభుత్వమే. ఇప్పుడు తాము కాదంటూ అబద్దాలు చెబుతున్నారు. ఓటమి దెబ్బతో వారు ఇలా మాట్లాడుతున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు బీఆర్ఎస్ నేతలు అబద్దాలు చెప్పడం తప్ప నిజాలు చెప్పే పరిస్థితి లేదు. వాటినే పదేళ్లు విన్నాం. ఇకపై ప్రజలు మోసపోవద్దు. కేసీఆర్ తనకోసం తన కుటుంబం కోసం పని చేశారు. ఇప్పుడున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన మాట కోసం పని చేస్తున్నారు. ప్రజలకిచ్చిన హామీలు నేరవేర్చే వరకు కష్టపడతాం. గతంలో కేసీఆర్ గురుకుల పాఠశాలలు పెట్టి కులాల వారిగా విద్యార్థులను విభజించారు. మా సర్కార్ ప్రతి నియోజకవర్గానికి ఒక అంతర్జాతీయ మోడల్ స్కూల్ నిర్మిస్తోంది. అన్ని వర్గాల ప్రజలకు అందులో ప్రవేశాలు కల్పిస్తాం' అని గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.

# జీవన్ రెడ్డి ఆవేదన అర్థమయ్యింది

## ఆయనకు అండగా నేనున్నాను: జగ్గారెడ్డి

హైదరాబాద్,అక్టోబర్ 25 : జీవన్‌రెడ్డి ఒంటరి కాదు.. సమయం వచ్చినప్పుడు జగ్గారెడ్డి అండగా ఉంటారని స్పష్టం చేశారు. జీవన్‌రెడ్డి రాజకీయ జీవితం అంతా కాంగ్రెస్‌లోనే కొనసాగిందని, ఆయనకు అడుగడుగునా కష్టాలు ఎదురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆవేదనతో కాంగ్రెస్ అగ్రనేతలకు లేఖలు రాయడం, మీడియాలో ఆవేదన వ్యక్తం చేయడంపై మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి తీవ్రంగా స్పందించారు. నిన్న జీవన్‌రెడ్డి ఆవేదన మీడియాలో చూసిన తర్వాత చాలా బాధ అనిపించిందని అన్నారు. ఏం జరుగుతుందో తనకు అర్థం కావడం లేదని, ఏం మాట్లాడాలో తెలియడం లేదని.. అందుకే ఏమీ మాట్లాడలేకపోతున్నానని పేర్కొన్నారు. ఈ వయసులో కూడా ఆయనకు ఈ ఆవేదన ఏంటి అని మనసుకు బాధ కలిగిందన్నారు. జీవన్ రెడ్డికి...ఈ మాత్రమైనా జగ్గారెడ్డి అండగా ఉన్నాడని చెప్పడానికే తన మనసులో మాటని మీడియా ద్వారా తెలియజేస్తున్నట్లు చెప్పారు. తాను ఎవరినీ తప్పుపట్టడం లేదని.. జీవన్‌రెడ్డి ఒంటరి అని అనుకోవద్దని పేర్కొన్నారు. ఎప్పుడూ జనంలో ఉండే జీవన్ రెడ్డిని జగిత్యాల ప్రజలు, సంగారెడ్డిలో తనను ఎందుకు ఓడించారో అర్థం కావడం లేదన్నారు. జీవన్‌రెడ్డి సమస్యను అధిష్టానం గుర్తించి పరిష్కారం చూపాలని... సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీలను కోరుతున్నట్లు తెలిపారు.

# వాయి కాలుష్యంపై కేంద్రం కీలక సూచనలు

న్యూఢిల్లీ అక్టోబర్ 25 : దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రంగా ఉన్న విషయం తెలిసిందే. పొరుగు రాష్ట్రాల్లో వ్యర్థాలను తగలబెట్టడానికి తోడు.. పొగ మంచు రాజధాని ప్రాంతాన్ని కమ్మేయడంతో రోజురోజుకూ కాలుష్యం పెరిగిపోతోంది. రాజధానిలో మాత్రమే కాకుండా దేశంలోని పలు ప్రాంతాల్లో వాయు కాలుష్యం తీవ్రంగా పెరిగిపోతోంది. ఈ నేపథ్యంలో కేంద్రం అప్రమత్తమైంది. శీతాకాలం, పండుగలు సమీపిస్తుండటంతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించింది. ఈ మేరకు వివిధ రాష్ట్రాల్లోని వైద్య ఆరోగ్య శాఖలకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పలు హెచ్చరికలు జారీ చేసింది. వాయు కాలుష్యం తీవ్రతరం అవుతోందని.. ఇది అనారోగ్య పరిస్థితులకు దారి తీస్తుందని ఆందోళన వ్యక్తం చేసింది. బహిరంగ ప్రదేశాల్లో వాకింగ్‌కు వెళ్లడం, ఆటలు ఆడటం వంటి వాటికి ప్రజలు దూరంగా ఉండాలని తెలిపింది. ముఖ్యంగా గర్భిణి స్త్రీలు, పిల్లలు, వృద్ధులు, ట్రాఫిక్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అంతేకాకుండా పంట వ్యర్థాలను తగలపెట్టడం, పండగ సమయంలో బాణాసంచా కాల్చడం వంటివి తగ్గించడం అతిముఖ్యమైన చర్యలుగా కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. ప్రభుత్వ యాప్ ద్వారా ఎప్పటికప్పుడు గాలి నాణ్యతను పర్యవేక్షించాలని సూచించింది. శ్వాసకోశ, గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారు కాలుష్యానికి దూరంగా ఉండాలని.. అలాంటివారు బహిరంగ ప్రదేశాల్లో తిరగడం తగ్గించాలని పేర్కొంది. 'వాతావరణ మార్పు మానవులపై ప్రభావం' జాతీయ కార్యక్రమాన్ని చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించింది.

# అమ్మాయి పిలిచిందని వెళ్లి.. బుక్కాయ్యాడు..!

హైదరాబాద్ అక్టోబర్ 25 : పెళ్లి కావడం లేదని అబ్బాయిలు తలలు పట్టుకుంటున్నారు. ఎన్ని సంబంధాలు వెతికినా కుదరడం లేదని వాపోతున్నారు. ఈ నేపథ్యంలో డేటింగ్ యాప్‌లు, మ్యాట్రిమోనీ సైట్లను ఆశ్రయిస్తున్నారు. అయితే అక్కడా ఫేక్ ఖాతాలతో మోసపోతున్నారు. అడ్డంగా బుక్కై జేబులు ఖాళీ చేసుకుంటున్నారు. అందమైన ఫొటలతో అబ్బాయిలను మయమరిపిస్తున్న కొంతమంది యువతులు.. రొమాంటిక్‌గా చాట్ చేస్తూ మెల్లిగా ఊబిలోకి దించుతున్నారు. ఉత్తర్ ప్రదేశ్‌లో తాజాగా అలాంటి నయా మోసమే ఒకటి వెలుగులోకి వచ్చింది. డేటింగ్ పేరుతో తీసుకెళ్లిన ఓ యువతి ఇచ్చిన షాక్‌కు యువకుడు కంగు తిన్నాడు. ఢిల్లీ చెందిన ఓ యువకుడు ఉత్తర్ ప్రదేశ్ ఘజియాబాద్‌లో నివాసం ఉంటున్నాడు. అయితే అక్టోబర్ 21న అతనికి ఓ యువతి నుంచి వాట్సాప్ సందేశం వచ్చింది. దానికి అతను స్పందించడంతో ఇద్దరి మధ్య మాటమాట కలిసింది. అమ్మాయి కొంచెం రొమాంటిక్‌గా మాట్లాడడంతో అబ్బాయి ఆమె వలలో పడిపోయాడు. మంచిగా మాట్లాడిన యువతి ఇద్దరం కలుద్దామని కోరింది. అతన్ని కౌశాంబి మెట్రో స్టేషన్ వద్ద రమ్మని చెప్పింది. దీంతో యువకుడు అందంగా తయారయ్యి అక్కడి చేరుకున్నాడు. కాసేపటికి యువతీ వచ్చింది. అనంతరం హొటల్‌కు వెళ్దామని అమ్మాయి చెప్పగా యువకుడు సైతం సరే అన్నాడు. అనంతరం ఇద్దరూ కలిసి కౌశాంబి హొటల్‌లోని మొదటి అంతస్తులో ఉన్న టైగర్ కేఫ్‌కు చేరుకున్నారు. అయితే అక్కడి వాతావరణం మొత్తం అనుమానాస్పదంగా ఉన్నట్లు యువకుడికి అర్థమైంది. హొటల్‌కు సైన్ బోర్డు లేదు, ఆన్ లైన్‌లో వెతికినా కేఫ్ పేరు ఎక్కడా కనిపించలేదు. దీంతో వెంటనే అతను స్నేహితుడికి తన లైవ్ లొకేషన్ షేర్ చేశాడు. తనకు ఏదో అనుమానంగా ఉందని, తనను కిడ్నాప్ చేసే అవకాశం ఉందని మెసేజ్ చేశాడు. అయితే అమ్మాయి ఓ కూల్ డ్రింక్ ఆర్డర్ చేసింది. ఇద్దరూ కాసేపు మాట్లాడుకున్న తర్వాత బయలుదేరే సమయంలో బిల్ వచ్చింది. అది చూసి యువకుడు ఒక్కసారిగా షాక్ అయ్యాడు. రూ.16,400 కట్టాలని హొటల్ సిబ్బంది చెప్పడంతో అయోమయానికి గురయ్యాడు. దీంతో హొటల్ సిబ్బందిని గట్టిగా నిలదీశాడు. యువకుడిని బలవంతంగా ఆపిన హొటల్ సిబ్బంది అతడు బయటకు వెళ్లేందుకు నిరాకరించారు. రూ.50వేలు కడితేనే వదులుతామంటూ బెదిరింపులకు దిగారు. దీంతో విషయాన్ని తన స్నేహితుడికి చెప్పాడు. అతను వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా బాధితుడి వద్దకు వారు చేరుకున్నారు. దీంతో డేటింగ్ యాప్స్ ముఠా గుట్టురట్టు అయ్యింది. యువకుడు జరిగిన విషయాన్ని చెప్పగా పోలీసులు హొటల్‌లో తనిఖీలు చేపట్టారు. వారి ఫోన్లను చెక్ చేయగా నలుగురు అమ్మాయిలు వివిధ డేటింగ్ యాప్స్‌లో వివిధ పేర్లతో ఖాతాలు కలిగి ఉన్నట్లు గుర్తించారు. యువకులకు వల పన్ని వారిని హొటల్‌కు తీసుకువచ్చి డబ్బులు దండుకుంటున్నట్లు గుర్తించారు. వెంటనే ఐదుగురు అమ్మాయిలు, ముగ్గురు అబ్బాయిలను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిపై కేసు నమోదు చేసి కటకటాల వెనక్కి పంపారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఆన్ లైన్ ప్లాట్‌ఫామ్స్‌లో పరిచమయ్యే అమ్మాయిలు, అబ్బాయిల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు.

# గంగులకు బిఆర్ఎస్ నేతల పరామర్శ



కరీంనగర్,అక్టోబర్25 : మాజీ మంత్రి, కరీంనగర్ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌ను మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి, జోగు రామన్న, మాజీ ఎంపీ, ఎమ్మెల్యేలు పరామర్శించారు. ఎమ్మెల్యే గంగుల మాతృమూర్తి గంగుల లక్ష్మి నర్సమ్మ ఇటీవల మరణించిన నేపథ్యంలో కరీంనగర్‌లోని గంగుల కమలాకర్ నివాసానికి వెళ్లి లక్ష్మి నర్సమ్మ(85) చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. కాగా, కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న గంగుల లక్ష్మి నర్సమ్మ కరీంనగర్‌లోని గంగుల నివాసంలో మంగళవారం ఉదయం కన్నుమూసిన విషయం తెలిసిందే. నివాళులు అర్పించిన వారిలో మాజీ మంత్రులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి, జోగు రామన్న, ఎమ్మెల్సీ ఎల్ రమణ, మాజీ ఎమ్మెల్యేలు డా.గాదరి కిశోర్ కుమార్, ఎన్ భాస్కర్ రా, పైళ్ల శేఖర్ రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, కంచర్ల భూపాల్ రెడ్డి, కోరుకంటి చందర, మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ విజయ, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, మాజీ గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్, తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై హైకోర్టులో విచారణ

## తదుపరి విచారణ నవంబర్ 4కు వాయిదా

హైదరాబాద్,అక్టోబర్25 : ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ పిల్‌ను దాఖలు చేశారు. పార్టీ పర్సన్‌గా వాదనలను కేఏ పాల్ వినిపించారు. కేఏ పాల్ వాదనలు విన్న తర్వాత ప్రతివాదులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను నవంబర్ 4వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది. తెలంగాణ వ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న హత్యాచారులపై హైకోర్టులో మరో పిల్ దాఖలైంది. ఈ పిల్‌ను కూడా కేఏ పాల్ దాఖలు చేశారు. కేఏ పాల్ వాదనలను వినిపించారు. వాదనలు విన్న అనంతరం తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ నవంబర్ 4వ తేదీకు హైకోర్టు వాయిదా వేసింది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై తెలంగాణ హైకోర్ట్ విచారణ చేసింది. బీఆర్ఎస్ పార్టీలో గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై స్పీకర్ అనర్హత వేటు ప్రకట ంచాలని కోరుతూ కూకట్?పల్లి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గౌడ్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిటిషన్లు వేశారు. ఈ పిటిషన్‌పై న్యాయస్థానం ఈరోజు విచారణ చేసింది. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద్ గౌడ్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అనర్హతపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు తీర్పులున్నా పరిగణలోకి తీసుకోవడంలేదన్నారు. పిటీషనర్ల తరపు న్యాయవాదులు. దీనిపై ఇవాళ హైకోర్టులో విచారణ జరిగింది. కాగా బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై జులై 3న హైకోర్టులో విచారణ జరిగింది. వాదనలు విన్న న్యాయస్థానం విచారణను వాయిదా వేసింది. ఎమ్మెల్యేలు బీఆర్ఎస్?ను వీడి కాంగ్రెస్?లో చేరారని.. వారిని అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ కూకట్?పల్లి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గౌడ్, హుజూరాబాద్? శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డిలు కొద్ది రోజుల క్రితం వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే.

# మూసీ ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీజేపీలు డ్రామాలు

## రేంవత్, బండిలవి పొలిటికల్ డ్రామాలన్న సతీశ్ రెడ్డి

హైదరాబాద్,అక్టోబర్25 : మూసీ ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీజేపీలు డ్రామాలు ఆడుతున్నాయని బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై.సతీశ్‌రెడ్డి విమర్శించారు. ఆర్(రేవంత్), ఎస్(సంజయ్) బ్రదర్స్ పొలిటికల్ డ్రామా ఆడుతున్నారని అన్నారు. ధర్నాల పేరుతో పబ్లిసిటీ చేసుకుంటున్నారని మండిపడ్డారు. బీజేపీ నుంచి ఇద్దరు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఉన్నారని.. నిజంగానే మూసీ పరివాహక ప్రజలకు అండగా ఉండాలనే ఉద్దేశం ఉంటే.. ఆ ప్రాజెక్టును ఆపొచ్చు కదా అని ప్రశ్నించారు. మూసీ సుందరీకరణ ప్రాజెక్టుకు కావాల్సిన అనుమతులు ఇవ్వాల్సింది కేంద్ర ప్రభుత్వమే కదా అని వై.సతీశ్ రెడ్డి అన్నారు. ప్రపంచ బ్యాంకు నుంచి రావాల్సిన లోన్‌కు కూడా అనుమతి ఇవ్వాల్సింది కేంద్రమే అని తెలిపారు. అలాంటప్పుడు ఇద్దరు కేంద్రమంత్రులు ప్రధాని మోదీ దగ్గర, ఆర్థిక మంత్రి దగ్గర కూర్చుని.. ప్రపంచబ్యాంకు లోన్‌నుఅడ్డుకోవచ్చని.. అప్పుడు మూసీ ప్రాజెక్టు ఆగుతుందని వివరించారు. ఈ ప్రాజెక్టును ఆపడం ద్వారా లక్షకు పైగా కుటుంబాల బతుకులు రోడ్డున పడకుండా ఉంటాయని అన్నారు. కానీ ఇవన్నీ పక్కన పెట్టేసి.. కేవలం పబ్లిసిటీ కోసం రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేయడం సరికాదని హితవు పలికారు. అంతర్గంగా ఇద్దరు మద్దతు ఇచ్చుకుంటూ.. బయటకు మాత్రం బాధ ఉన్నట్టుగా నటిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి, బీజేపీకి, అలాగే రేవంత్ రెడ్డి, ఇద్దరు కేంద్రమంత్రులకు ఎలాంటి లోపాయికారి ఒప్పందం లేకపోతే వెంటనే ప్రపంచబ్యాంకు లోన్ ప్రతిపాదనలను ఆపించాలని కిషన్ రెడ్డి, బండి సంజయ్‌ను సతీశ్‌రెడ్డి డిమాండ్ చేశారు. అప్పుడే మూసీ పరివాహక ప్రజల గురించి మాట్లాడే అధికారం బీజేపీకి ఉంటుందని అన్నారు. లేకపోతే కాంగ్రెస్, బీజేపీలు రెండూ ఒక్కటేనని మరోసారి మీ అంతట మీరే ఒప్పుకున్నట్టు అవుతుందని తెలిపారు. ఈ అంశంలో గవర్నర్ జోక్యం చేసుకోవాలని సతీశ్ రెడ్డి కోరారు. గతంలో చిన్న చిన్న అంశాలకు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గవర్నర్లు ఇబ్బందులు పెట్టారని.. పాలన సరిగా సాగకుండా అడ్డుకున్నారని అన్నారు. కానీ ఇప్పుడు లక్ష కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వచ్చినా.. గవర్నర్ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. గతంలో బీజేపీ పెద్ద నాయకుల ఆదేశాలతో 9 ముఖ్యమైన బిల్లులు నెలల పాటు గత గవర్నర్ ఆపారని గుర్తుచేశారు. మరి మూసీ విషయంలో బీజేపీ నాయకులు ఎందుకు గవర్నర్ ను కలిసి ఈ ప్రాజెక్టును అడ్డుకోవాలని చెప్పడం లేదని నిలదీశారు. అంటే బీజేపీది లోపల ఒక మాట.. బయట ఒకమాట.. అంతర్గతంగా హస్తంతో దోస్తీ చేస్తూ.. బయటకు మాత్రం మూసీ బాధితులకు మద్దతుగా నిలుస్తున్నట్టుగా డ్రామాలు చేస్తున్నారని విమర్శించారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శనివారం 26 అక్టోబర్ 2024





# ఆరోగ్య సమస్యలుంటే నడక మార్గంలో రావద్దు

**గుండె సంబంధిత వ్యాధులుంటే జాగ్రత్త**

**నడక మార్గ భక్తులకు టిటిడి ముందస్తు హెచ్చరిక**



తిరుపతి,అక్టోబర్ 25 : తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి దర్శనానికి ప్రతీరోజూ వేలాది మంది భక్తులు తరలివస్తుంటారు. శ్రీవారిని నడకమార్గంలో వెళ్లి దర్శించుకునే భక్తుల సంఖ్య కూడా పెద్ద సంఖ్యలో ఉ ంటుంది. అయితే గుండె సంబంధిత సమస్యలు, పలు అనారోగ్య సమస్యలు ఉన్న వారు నడకమార్గంలో వెళ్లడం వల్ల ఎన్నో ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఇలాంటి వారి కోసమే టిటిడి కీలక సూచనలు చేసింది. 60 ఏళ్లు దాటిన వృద్ధులు, మధుమేహం, అధిక రక్తపోటు, ఉబ్బసం, మూర్ఛ, కీళ్ల వ్యాధులు ఉన్న భక్తులు తిరుమలకు కాలినడకన రావడం మంచిది కాదు. ఊబకాయంతో బాధపడుతున్న భక్తులు, గుండె సంబంధిత వ్యాధులు ఉ న్నవారు తిరుమల కొండకు నడక దారిన రావడం శ్రేయస్కరం కాదు. తిరుమల కొండ సముద్ర మట్టానికి చాలా ఎత్తులో ఉండటం కారణంగా ఆక్సిజన్ స్థాయి తక్కువగా ఉంటుంది. కాలినడకన రావడం చాలా ఒత్తిడితో కూడుకున్నది.. కాబట్టి గుండె సంబంధిత వ్యాధులు, ఉబ్బస వ్యాధిని తీవ్రతరం చేసే అవకాశం ఉంది.. కనుక భక్తులు తదనగుణంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న భక్తులు వారి రోజువారి మందులు వెంట తెచ్చుకోవడం ద్వారా సమస్యలను నివారించవచ్చు. కాలినడకన వచ్చే భక్తులకు ఏమైనా సమస్యలు ఎదురైతే అలిపిరి కాలిబాట మార్గంలోని 1500 మెట్టు, గాలి గోపురం, భాష్యకార్ల సన్నిధి వద్ద వైద్య సహాయం పొందవచ్చు. తిరుమలలోని అశ్వినీ ఆసుపత్రి, ఇతర వైద్యశాలల్లో నిరంతర వైద్య సదుపాయం పొందవచ్చు. దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధిగ్రస్తులకు అత్యవసర పరిస్థితుల్లో తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రిలో డయాలసిస్ సౌకర్యం అందుబాటులో ఉంది. తిరుమలకు కాలినడకన రాదలచిన భక్తులు పై సూచనలను తప్పనిసరిగా పాటించాలని.. తమకు సహకరించాలని ఓ ప్రకటనలో టిటిడి విజ్ఞప్తి చేసింది.

## చంచల్‌గూడ నుంచి జానీ మాస్టర్ విడుదల

**లైంగిక వేధింపులు, పోక్సో కేసులో నిందితుడు**

హైదరాబాద్,అక్టోబర్ 25 : అసిస్టెంట్ మహిళా కొరియోగ్రాఫర్‌పై లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ శు క్రవారంచంచల్ గూడ జైలు నుంచి బెయిల్‌పై విడుదల అయ్యారు. హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో చంచల్ గూడ జైలు నుంచి బయటకు వచ్చారు. 36 రోజులు పాటు ఆయన చంచల్ గూడ జైల్లో ఉన్నారు. లైంగిక వేధింపులు, పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న జానీ మాస్టర్‌ను రాజేంద్రనగర్ ఎస్‌వోటీ పోలీసులు గోవాలో అదుపులోకి తీసుకున్నారు. అనంతరం గోవా స్థానిక కోర్టులో ప్రవేశపెట్టి పీటీ వారెంట్ తీసుకుని.. హైదరాబాద్ తీసుకువచ్చారు. జానీ మాస్టర్‌పై రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌లో లైంగిక వేధింపులకు సంబంధించి జీరో ఎఫ్ఐఆర్ కాగా, అదే రోజున నార్సింగ్ పోలీసులు మరో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అనంతరం బాధితురాలి వాంగ్మూలాన్ని సేకరించారు. తనపై జానీ మాస్టర్ లైంగిక దాడికి పాల్పడ్డట్లు బాధితురాలు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.తాను మిన్నకుండిపోవడాన్ని అవకాశంగా తీసుకుని, తరచూ షూటింగ్ ప్రదేశాల్లో వేధించేవాడని.. వ్యానిటీ వ్యాన్‌లో తన కోరిక తీర్చాలంటూ బలవంతపెట్టేవాడని వివరించారు. ఒప్పుకోకుంటే తన జుట్టు పట్టుకుని దాడి చేసేవాడని.. ఓ సందర్భంలో అద్దంతో నా ముఖంపై కొట్టాడని వాపోయారు. మాట వినకపోతే.. షూటింగ్ లొకేషన్‌లో అందరి ముందు అవమానపరిచేవాడని, అసభ్యంగా తాకేవాడని తెలిపారు. మతం మారి, తనను పెళ్లి చేసుకోవాలని హింసించేవాడని చెప్పారు. జానీ మాస్టర్ వేధింపులు పెరగడంతో.. తాను సొంతంగా పనిచేయడం ప్రారంభించినట్లు బాధితురాలు పోలీసులకు తెలిపారు.

## ఆదిత్య థాకరేపై మిలింద్ దేవ్‌రా

మహారాష్ట్ర అక్టోబర్ 25 : మహారాష్ట్ర మాజీ మంత్రి, మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాకరే తనయుడు ఆదిత్య థాకరేపై రాజ్యసభ సభ్యుడు మిలింద్ దేవ్‌రాను బరిలో దించాలని సీఎం ఏక్‌నాథ్ షిండే వర్గం శివసేన పార్టీ నిర్ణయించింది. ఉద్ధవ్ థాకరే వర్గం శివసేన పార్టీ అభ్యర్థిగా ఆదిత్య థాకరే నామినేషన్ దాఖలు చేసిన మరుసటి రోజే ఏక్‌నాథ్ షిండే పార్టీ ఈ నిర్ణయం తీసుకుంది. మిలింద్ దేవ్‌రా దక్షిణ ముంబై నుంచి ఇప్పటికే మూడు పర్యాయాలు ఎంపీగా గెలిచారు. ప్రస్తుతం ఆయన రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతున్నారు. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఏక్‌నాథ్ షిండే వర్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాధ్యతలను మిలింద్ దేవ్‌రాకు అప్పగించారు. అక్కడ ఆయన సమర్థంగా పనిచేయడంతో వర్లి ఆదిత్య థాకరే సొంత నియోజకవర్గం అయినప్పటికీ అక్కడ ఉద్ధవ్ థాకరే వర్గం శివసేనకు కేవలం 6,500 మెజారిటీ మాత్రమే వచ్చింది. ఇప్పుడు వర్లీలో ఆదిత్య థాకరే, మిలింద్ దేవ్‌రా మధ్య మాత్రమే పోటీలేదు. అక్కడ మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన కూడా నియోజకవర్గంపై పట్టున్న సందీప్ దేశ్‌పాండేను బరిలో దించింది. కాగా ఆదిత్య థాకరే గురువారం వర్లి అసెంబ్లీ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసారి కూడా వర్లి ప్రజలు కచ్చితంగా తననే గెలిపిస్తారని ధీమా వ్యక్తంచేశారు. మహారాష్ట్రలో మొత్తం 288 స్థానాలకు నవంబర్ 20న పోలింగ్ జరగనుంది. నవంబర్ 23న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. ఈ ఎన్నికల్లో అధికార మహాయుతి, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీల మధ్యనే ప్రధాన పోటీ ఉండనుంది.

## ఐఏఎస్ అమేయకుమార్ భూమాయ

### వరుసగా మూడోరోజు ఇడి ముందు హాజరు

హైదరాబాద్,అక్టోబర్25 : మాజీ కలెక్టర్ అమోయ్ కుమార్‌పై మరో భూ కుంభ కోణం ఫిర్యాదు తెర పైకి వచ్చింది. దాదాపు రూ. 1000 కోట్ల విలువ చేసే భూమిని అమోయ్ కుమార్ మాయం చేశారని బాధితులు ఫిర్యాదు చేశారు. 840 మంది ఎ÷-లాట్ ఓనర్స్‌ను అమాయకుమార్ తన అధికారాన్ని అడ్డుపెట్టుకొని మోసం చేశాడన్నారు. రెవెన్యూ రికార్డుల్లో ఎ÷-లాట్ ఓనర్ల పేర్లు ఉన్నప్పటికీ ఇతరుల పేర్ల మీద అక్రమంగా ధరణిలో చేర్చి భూములను ఇతరులకు బదులాయించినట్టు ఇడికి ఫిర్యాదు చేశారు. న్యాయం చేయాలని ఇప్పటికే కోర్టులో పోరాటం చే స్తున్నామన్నారు. మూడోరోజు విచారణలో ఐఎఎస్ అధికారి అమోయ్ కుమార్‌పై ఇడి ప్రశ్నల వర్షం కురిపిచింది. శుక్రవారం కూడా ఉదయం 9 గంటలకు ఇడి కార్యాలయానికి హాజరైన అమోయ్‌కుమార్‌ను ఇడి అధికారులు ప్రశ్నించారు. దాదాపు 8 గంటల పాటు అమోయ్ కుమార్‌ని ఇడి అధికారులు విచారించారు. మహేశ్వరం మండలం నాగారంలోని సర్వే నెంబర్ 181,182 భూములపై విచారణ చేపట్టినట్టు తెలుస్తోంది. సుమారు 70 ఎకరాల భూదాన్ భూములు అన్యాక్రాంతంపై ప్రశ్నల వర్షం కురిపించినట్లు సమాచారం. రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలకు గతంలో కలెక్టర్ గా పని చేసిన సమయంలో విలువైన ప్రభుత్వ భూములతోపాటు, భూదాన్ భూములను గత ప్రభుత్వ నాయకులను అడ్డం పెట్టుకొని అతి తక్కువ ధరలకు ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించారని అమోయ్ కుమార్ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అలాగే ఆయా జిల్లాలలోని రైతులను బెదిరించి వారి భూములను బలవంతంగా లాక్కున్నారని పలువురు రైతులు రెవెన్యూ అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఇడి రంగంలోకి దిగి విచారణకు రావాలని నోటీసులు జారీ చేసింది. గత రెండు రోజులుగా ఉదయం నుండి సాయంత్రం వరకు సుదీర్ఘ విచారణ జరిపి అమోయ్ వాంగ్మూలాన్ని అధికారులు రికార్డ్ చేశారు. ఈ క్రమంలోనే శుక్రవారం కూడా అమోయ్ కుమార్ నుండి మరింత సమాచారం రాబట్టినట్టు తెలుస్తోంది.

## కెటిఆర్‌కు జైలు భయం పట్టుకుంది

**పదేళ్ల అక్రమాల భయం కనిపిస్తోంది**

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శలు**

హైదరాబాద్,అక్టోబర్ 25 : బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ అధ్యక్షుడు కేటీఆర్‌కు జైలు భయం పట్టుకుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. జైలుకు పోవాల్సి వస్తుందన్న టెన్షన్‌లో ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తరచూ జైలుకు వెళ్లడానికి సిద్ధమని అంటున్నారని అన్నారు. పదేళ్లలో చేసిన అక్రమాలు బయటకు వస్తాయన్న భయం ఆయనలో కనిపిస్తోంది. మేం ఏం చేయగలమో రెండు ఎన్నికల్లో చేసి చూపించాం. నాలుగు రోజులు ఓపిక పడితే ఇంకా ఏం చేస్తామో మీకే తెలుస్తుంది.పార్టీ మారిన వారు వ్యభిచారులు అయితే ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలను మంత్రులు చేసిన వారిని ఏమనాలి? పదేళ్లలో 60 మందికి పైగా ప్రతిపక్ష ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను చేర్చుకున్న మీ తండ్రికి ఏం పేరు పెట్టాలో మీరే చెప్పండి. అధికారంలో ఉన్నన్ని రోజులు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన మిమ్మల్ని ఎన్ని రాళ్లతో కొట్టాలి. కేటీఆర్.. ఎందుకు ఆనాడు ప్రతిపక్ష ఎమ్మెల్యేలను చేర్చుకున్నావ్. సిరిసిల్లలో అన్నిపార్టీల నుంచి పోటీ చేసిన ఎమ్మెల్యే అభ్యర్థులను భారాసలో చేర్చుకున్నావు. మీరు ఎన్ని చెప్పినా.. తెలంగాణ ప్రజలు మిమ్మల్ని పట్టించుకోరు' అని ఆది శ్రీనివాస్ అన్నారు.

## నౌక ఢీకొనడంతో కూలిన బాల్టిమోర్ వంతెన

**రూ. 840 కోట్లు చెల్లించేందుకు అంగీకారం**

న్యూయార్క్,అక్టోబర్25(ఆర్ఎన్ఎ): అమెరికాలోని బాల్టిమోర్‌లో నౌక ఢీకొనడంతో ఓ వంతెన కూలి పోయింది. ఈ ఏడాది మార్చిలో జరిగిన ఈ ఘటనపై కార్గోషిప్‌కు చెందిన యజమానితో రూ.840 కోట్ల నష్టపరిహారం చెల్లింపునకు ఒప్పందం జరిగినట్లు అమెరికా న్యాయశాఖ తెలిపింది. 'ఆరుగురి ప్రాణాలు బలిగొనడంతో పాటు భారీ నష్టాన్ని కలిగించిన ఈ ఘోరమైన ఘటనకు దాదాపు ఏడు నెలల తర్వాత పరిష్కారం లభించింది. మేము ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకున్నాం. గ్రేస్ ఓషన్ ప్రైవేట్ లిమిటెడ్, సినర్జీ మెరైన్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా 101.1 మిలియన్ డాలర్లు (రూ.840 కోట్లు) చెల్లించేందుకు అంగీకరించాయని న్యాయశాఖ అధికారి బెంజమిన్ మిజర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇదిలాఉ ండగా.. ఫ్రాన్సిస్ స్కాట్ కీ వంతెన పునర్నిర్మాణానికి సంబంధించిన నష్టపరిహారాన్ని ఈ ఒప్పందంలో చేర్చలేదని న్యాయశాఖ వెల్లడించింది. ఇది మేరీల్యాండ్ రాష్ట్రానికి చెందిన ప్రత్యేక దావా అంశమని పేర్కొంది. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన ఆరుగురు కార్మికుల కుటుంబాలు దాఖలు చేసిన పిటిషన్లపై వాదనలు కొనసాగుతున్నట్లు తెలిపింది. నౌక ఢీకొనడంతో పటాప్‌స్కో నదిపై ఉన్న ఫ్రాన్సిస్ స్కాట్ కీ వంతెన కుప్పకూలిన విషయం తెలిసిందే. అమెరికా కాలమానం ప్రకారం.. మార్చి 25న అర్ధరాత్రి దాటాక జరిగిన ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందారు. ఆ సమయంలో నౌకలో భారత సిబ్బంది సైతం ఉన్నారు. అయితే, ప్రమాదానికి ముందే వారు అధికారులను అప్రమత్తం చేయడంతో వంతెనపై రాకపోకలను నిలిపివేయ గలిగారు. దీంతో భారీస్థాయి ప్రాణనష్టం తప్పిందని అప్పట్లో అధికారులు వెల్లడించారు.

## సరైకెల్లాలో బీజేపీ అభ్యర్థిగా మాజీ ముఖ్యమంత్రి చంపాయ్ సోరెన్ నామినేషన్ దాఖలు

జార్ఖండ్ అక్టోబర్ 25 : మాజీ ముఖ్యమంత్రి చంపాయ్ సోరెన్ సరైకెల్లా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. శుక్రవారం ఉ దయం పార్టీ స్థానిక నేతలతో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వెళ్లిన చంపాయ్ సోరెన్.. రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని అన్నారు. జార్ఖండ్‌లోకి బంగ్లాదేశీ చొరబాటుదారుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నదని, ఈ నేపథ్యంలో కేవలం బీజేపీ మాత్రమే స్థానికులకు, రాష్ట్రంలోని గిరిజనులకు న్యాయం చేయగలదని సోరెన్ అన్నారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 81 సీట్లలో విజయం సాధించబోతున్నదని ఆయన జోస్యం చెప్పారు. కేవలం జార?ండ్‌లోనేగాక, దేశమంతటా బీజేపీ హవా నడుస్తున్నదని అన్నారు. బీజేపీ ప్రభంజనాన్ని అడ్డుకోవడం ఎవరి తరంకాదని ఆయన వ్యాఖ్యానించారు.

## భద్రాచలం రాములోరిని దర్శించుకున్న గవర్నర్

**ప్రత్యేక పూజల అనంతరం వేదాశీర్వచనం**

భద్రాచలం,అక్టోబర్ 25 : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దర్శించుకున్నారు. ప్రధానాలయంలోని ధ్రువమూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆ తర్వాత ఆలయానికి అనుబంధంగా ఉన్న ఆంజనేయస్వామి, లక్ష్మీ తాయారు అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అర్చకులు ఆయనకు వేదాశీర్వచనం పలికారు. గవర్నర్‌కు స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను ఆలయ ఈవో రమాదేవి అందజేశారు. అంతకుముందు గవర్నర్‌కు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్ స్వాగతం పలికారు. గవర్నర్‌తో పాటు మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు స్వామివారిని దర్శించుకున్నారు.

## దంతేరాస్ రోజు..బంగారమే కొనాలని లేదు

**తమలపాకులతోనూ లక్ష్మీదేవినిపూజించవచ్చు**



ముంబై,అక్టోబర్ 25 : ధన్ తేరాస్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందరికీ ఈ పండుగ గురించి తెలుసు. ధంతేరాస్ రోజు ధన్వంతరీని పూజిస్తారు. ధన్వంతరీని పూజించడం వల్ల ఆర్థిక కష్టాలు, అనారోగ్య సమస్యలు దూరమవుతాయన్న నమ్మకం. ఈ ధంతేరాస్ నుంచే దీపావళి పండుగ ప్రారంభం అవుతుంది. ఈ ఏడాది అక్టోబర్ 29న ధంతేరాస్ వస్తుంది. ఈ రోజున చాలా మంది బంగారం, వెండి ఆభరణాలను కొనుగోలు చేస్తారు.బంగారం, వెండి వస్తువులు, ఆభరణాలను కొనలేని వారు కూడా ఉ ంటారు. అలాంటి వారు ఇప్పుడు చెప్పే వాటిని కొన్నా చాలా మంచిదని, ఆర్థికంగా బలపడతారని పండితులు చెబుతారు. హిందూ సంప్రదాయం ప్రకారం ఇంట్లో ఎలాంటి శుభకార్యాలను తలపెట్టినా తమలపాకులను ఉపయోగిస్తూ ఉంటారు. తమల పాకులను లక్ష్మీ దేవి స్వరూపంగా కూడా భావిస్తారు. ధంతేరస్ రోజున తమల పాకులు కొని లక్ష్మీ దేవికి నైవేద్యంగా పెడితే.. ఆ జగన్మాత ఆశీస్సులు లభిస్తాయని అంటారు. ఆ తర్వాత రోజు వాటిని ఓ పవిత్ర నదిలో వదిలేయడం మంచిది. అలాగే కొత్తిమీర కొని ఇంటికి తీసుకొచ్చినా కూడా చాలా మంచిది. కొత్తి మీరను కూడా సంపదకు చిహ్నంగా భావిస్తారు. కాబట్టి ఈ రోజున కొత్తిమీరను కొంటే డబ్బుకు లోటు ఉండదు. పసుపు, కుంకుమలు అమ్మవారికి ప్రీతికరంగా భావిస్తారు. కాబట్టి ధంతేరాస్ రోజున పసుపు, కుంకుమ కొని ఇంటికి తీసుకురావచ్చు. దీని వలన స్త్రీలకు వైవాహిక జీవితం సంతోషంగా ఉ ంటుంది. అదృష్టాన్ని కూడా తెచ్చిపెడుతుంది. ధంతేరస్ రోజున చీపుర్లు కొంటే చాలా మంచిది. ఎందుకంటే చీపురును లక్ష్మీ దేవితో సమానంగా భావిస్తారు. ఆ రోజున చీపురు కొని ఇంటికి తీసుకొస్తే.. ఐశ్వర్యం, అదృష్టం కలిసి వస్తుందట. ఇంట్లో గొడవలు కూడా తగ్గుతాయి. పేదవారికి చీపుర్లు, చెప్పులు, గొడుగులు కొని ఇచ్చినా మంచిదే. ధంతేరాస్ రోజు ఉప్పు కొన్నా చాలా మంచిది. ఉప్పును కూడా ఎంతో పవిత్రంగా చూస్తారు. ఉప్పును లక్ష్మీ దేవిగా భావిస్తారు. కాబట్టి ఈ రోజున ఉప్పును కొని ఇంటికి తీసుకొచ్చినా మంచిదే. బంగారం,వెండి ధరలు ఆకాశాన్ని అంటుతున్న వేళ వాటిని కొనాలన్న నిబంధన ఏదీ లేదని కూడా అంటున్నారు. వ్యాపార ప్రకటనల మోజులో పడి ఇల్లు గుల్ల చేసుకోవద్దని హెచ్చరిస్తున్నారు.

## సోమశిల నుంచి శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణం

***నేటినుంచి అందుబాటులోకి విహార యాత్ర***

నాగర్‌కర్నూలు,అక్టోబర్25(ఆర్ఎన్ఎ):నల్లమల అటవీ ప్రాంతం, కొండకోనల మధ్య కృష్ణా నదిలో విహారానికి రాష్ట్ర పర్యాటకశాఖ సిద్ధమైంది. మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు ఈ నెల 26 నుంచి నాగర్‌కర్నూల్ జిల్లా సోమశిల నుంచి శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణాన్ని అందుబాటులోకి తీసుకురానుంది. కొల్లాపూర్ మండలం సోమశిల తీరంలో ఒకేసారి 120 మంది ప్రయాణించేలా డబుల్ డెక్కర్ తరహాలో ఏసీ లాంచీని ఏర్పాటు చేశారు. కృష్ణా నదిలో సోమశిల నుంచి శ్రీశైలం వరకు (120 కి.మీ) 7 గంటలపాటు లాంచీ ప్రయాణం ఉంటుంది. ఈ లాంచీ ప్రయాణానికి పెద్దలకు రూ.2 వేలు, పిల్లలకు రూ.1,600 టికెట్ ధర నిర్ణయించినట్లు సోమశిల లాంచీ ఇన్‌ఛార్జి శివకృష్ణ తెలిపారు.



# తడబడిన రోహిత్ సేన

**156 పరుగులకే భారత్ ఆలౌట్!**

**కివీస్ రెండో ఇన్నింగ్స్ 198/5**

**ప్రస్తుత ఆధిక్యం 301**

ష్.. ఏం మారలేదు. బౌలింగ్‌లో అదరగొట్టారనే సంతోషాన్ని భారత బ్యాటర్లు ఆవిరి చేశారు. ఆడుతోంది స్వదేశంలోనా.. పరాయి గడ్డపైనా అన్నట్టు స్పిన్‌కు దాసోహమయ్యారు. అటు భారత పిచ్‌లపై ఎలా బౌలింగ్ చేయాలో పక్కా ప్రణాళికలతో బరిలోకి దిగిన కివీస్ గొప్ప విజయం దిశగా సాగుతోంది. స్టార్లతో కూడిన భారత బ్యాటింగ్ లైన్‌పను స్పిన్నర్ శాంట్నర్ ఏడు వికెట్లతో వెన్ను విరవగా.. ఫిలిప్స్ రెండు వికెట్లు తీశాడు. ఆ తర్వాత కివీస్ బ్యాటర్లు ఎప్పటిలాగే రాణించి భారీ లక్ష్యాన్ని నిర్దేశించే ప్రయత్నంలో పడ్డారు. దీంతో భారత్‌కు ఈ టెస్టులో కూడా ఓటమి ఖాయంగా కనిపిస్తోంది.



పుణె: స్వదేశంలో అడుగుపెట్టిన ప్రతీ జట్టును వేటాడటమే తప్ప.. ప్రత్యర్థి ఉచ్చులో టీమిండియా పడిందే లేదు. కానీ ఇప్పుడు పరిస్థితి రివర్స్‌లా కనిపిస్తోంది. రెండో టెస్టులోనూ పర్యాటక న్యూజిలాండ్ స్పష్టమైన ఆధిపత్యం చూపుతోంది. ఇప్పటికే తొలి టెస్టును దక్కించుకున్న ఈ జట్టు ఇప్పుడు ఏకంగా సిరీస్ కోసం ఉవ్విళ్లూరుతోంది. జరిగింది రెండు రోజుల ఆటే అయినా కివీస్ ప్రస్తుతానికి 301 పరుగుల ఆధిక్యంలో ఉండడం విశేషం. శుక్రవారం ఆట ముగిసేసరికి ఈ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 53 ఓవర్లలో 5 వికెట్లకు 198 పరుగులు చేసింది. క్రీజులో బ్లండెల్ (30), ఫిలిప్స్ (9) ఉన్నారు. కెప్టెన్ లాథమ్ (86) అర్ధసెంచరీ సాధించాడు. స్పిన్నర్ వాషింగ్టన్ సుందర్‌కు 4 వికెట్లు దక్కాయి. అంతకుముందు భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 45.3 ఓవర్లలో 156 రన్స్‌కే కుప్పకూలింది. జడేజా (38), జైస్వాల్ (30), గిల్ (30) మాత్రమే రాణించారు. కెరీర్‌లో తొలిసారి శాంట్నర్ (7/53) ఐదు వికెట్ల మైలురాయిని అందుకున్నాడు. మరో మూడ్రోజుల ఆట ఉండడంతో మ్యాచ్ ఫలితం రావడం ఖాయమే. శనివారం కివీస్ సాధ్యమైనంత వేగంగా ఆడి మరో 50-100 రన్స్ జత చేసే చాన్సుంది. అదే జరిగితే నాలుగో ఇన్నింగ్స్‌లో భారత్ కష్టసాధ్యమైన ఛేదనకు బరిలోకి దిగాల్సి ఉంటుంది.

**ఇదేం బ్యాటింగ్..?:**

తొలిరోజు చివర్లోనే బ్యాటింగ్‌కు దిగిన రోహిత్‌సేనకు క్రీజులో కాస్త కుదురుకోవాలన్న ఆలోచనే లేకుండా పోయింది. టర్నింగ్ పిచ్‌పై ఆడడం తెలియదన్నట్టుగా మనోళ్లు పేలవ షాట్లతో పెవిలియన్ చేరారు. ఫలితంగా తొలి సెషన్‌లోనే జట్టు మరో 6వికెట్లు కోల్పోయింది. ఓవర్‌నైట్ స్కోరు 16/1తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన భారత జట్టులో ఆరంభంలో జైస్వాల్, గిల్ కివీస్ బౌలర్లను ఓపిగ్గా ఎదుర్కొన్నారు. జైస్వాల్ భారీషాట్లకు ప్రయత్నించినా.. గిల్ సాధికారిక షాట్లతో పైచేయి సాధించాడు. వీలు కుదిరినప్పుడల్లా బౌండరీలతో ఒత్తిడి పెంచాడు. అయితే వికెట్ నుంచి సహకారం అందుకున్న శాంట్నర్ మొదట గిల్‌తో తన వేట మొదలుపెట్టాడు. అతను కచ్చితమైన లెంగ్త్‌తో వేసిన బంతి ప్యాడ్లను తాకడంతో గిల్ ఎల్బీగా వెనుదిరిగాడు. దీంతో రెండో వికెట్‌కు 49 రన్స్ భాగస్వామ్యం ముగిసింది. ఆ తర్వాత ఓవర్‌లోనే లో-ఫుల్ టాస్ బంతిని స్వీప్ ఆడబోయిన విరాట్ కోహ్లీ (1)ని సైతం శాంట్నర్ బౌల్డ్ చేశాడు. మరో ఎండ్‌లో స్పిన్నర్ ఫిలిప్స్ కూడా ప్రభావం చూపుతూ జైస్వాల్, రిషభ్ పంత్ (18)లను అవుట్ చేసి జట్టును మరింత ఒత్తిడిలోకి నెట్టాడు. ఆదుకుంటాడనుకున్న సర్ఫరాజ్ (11) తక్కువ స్కోరుకే అవుటవడంతో 95/6 స్కోరుతో జట్టు కష్టాల్లో పడింది. ఇక లంచ్ బ్రేక్ తర్వాత జట్టు 7.3 ఓవర్లు మాత్రమే ఆడి మిగతా వికెట్లను కోల్పోయింది. అయితే జడేజా భారీషాట్లతో ఆకట్టుకున్నాడు. కానీ శాంట్నర్ ఒకే ఓవర్‌లో జడ్డూతో పాటు ఆకాశ్ దీప్ (6)ను అవుట్ చేశాడు. చివర్లో సుందర్ (18 నాటౌట్).. ఎజాజ్ ఓవర్‌లో 4,6,4తో కాస్త జోష్ తెచ్చాడు. కానీ, తర్వాతి ఓవర్‌లోనే బుమ్రాను శాంట్నర్ డకౌట్ చేయడంతో భారత్ ఇన్నింగ్స్‌కు తెరపడింది.

**రాణించిన లాథమ్:**

103 పరుగుల ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన కివీస్ దాదాపు రెండు సెషన్లపాటు ఆత్మవిశ్వాసంతో ఆడింది. ఓవర్‌కు నాలుగు పరుగుల రన్‌రేట్‌తో భారత బౌలర్లను దీటుగా ఎదుర్కొంది. స్పిన్నర్ సుందర్ మాత్రం మరో నాలుగు వికెట్లతో దెబ్బతీసే ప్రయత్నం చేశాడు. ఈ సిరీస‌లో పెద్దగా ఆకట్టుకోలేకపోతున్న కివీస్ కెప్టెన్ లాథమ్ ఈసారి సత్తా చాటాడు. భారత్ స్పిన్నర్లతోనే బౌలింగ్ మొదలెట్టినా.. ఓపెనర్లు ఎలాంటి ఇబ్బందిపడలేదు. లాథమ్ చక్కటి స్వీప్‌షాట్లతో ఆకట్టుకున్నాడు. మొత్తంగా రెండో సెషన్‌లో కాన్వే (17)ను సుందర్ అవుట్ చేయగా, విల్ యంగ్ (23)ను అశ్విన్ వెనక్కిపంపాడు. అలాగే చివరి సెషన్ ఆరంభంలోనే కీలక రచిన్ రవీంద్ర (9)ను సైతం సుందర్ అవుట్ చేసి భారత్‌కు ఊరటనిచ్చాడు. అయితే డారిల్ మిచెల్ (18), బ్లండెల్, కెప్టెన్ లాథమ్‌కు సహకారం అందించారు. దీంతో కివీస్ ఆధిక్యం మరింత పెరిగింది. శతకం వైపు సాగుతున్న లాథమ్ 45వ ఓవర్‌లో స్వీప్ షాట్‌కు వెళ్లి సుందర్‌కు చిక్కాడు. దీంతో ఐదో వికెట్‌కు 60 పరుగుల భాగస్వామ్యం ముగిసింది.

**భారత్‌పై కివీస్**

తరఫున మూడో ఉత్తమ బౌలింగ్ ప్రదర్శన (7/53) చేసిన శాంట్నర్. ఎజాజ్ (10/119), హ్యాడ్లీ (7/23) ముందున్నారు.

భారత గడ్డపై 300ం ఆధిక్యం సాధించడం కివీసకిది రెండోసారి. 2010లో 327 పరుగుల లక్ష్యాన్ని విధించింది.

స్కోరుబోర్డు

న్యూజిలాండ్

తొలి ఇన్నింగ్స్: 259బీ

భారత్ తొలి ఇన్నింగ్స్: జైస్వాల్ (సి) మిచెల్ (బి) ఫిలిప్స్ 30బీ రోహిత్ (బి) సౌథీ 0బీ గిల్ (ఎల్బీ) శాంట్నర్ 30బీ విరాట్ (బి) శాంట్నర్ 1బీ పంత్ (బి) ఫిలిప్స్ 18బీ సర్ఫరాజ్ (సి) ఓరోర్క్ (బి) శాంట్నర్ 11బీ జడేజా (ఎల్బీ) శాంట్నర్ 38బీ అశ్విన్ (ఎల్బీ) శాంట్నర్ 4బీ సుందర్ (నాటౌట్) 18బీ ఆకాశ్ (బి) శాంట్నర్ 6బీ బుమ్రా (ఎల్బీ) శాంట్నర్ 0బీ ఎక్స్‌ట్రాలు: 0. మొత్తం: 45.3 ఓవర్లలో 156 ఆలౌట్. వికెట్ల పతనం: 1-1, 2-50, 3-56, 4-70, 5-83, 6-95, 7-103, 8-136, 9-142, 10-156. బౌలింగ్: సౌథీ 6-1-18-1బీ ఓరోర్క్ 3-2-5-0బీ ఎజాజ్ 11-1-54-0బీ శాంట్నర్ 19.3-1-53-7బీ ఫిలిప్స్ 6-0-26-2.

న్యూజిలాండ్ రెండో ఇన్నింగ్స్: లాథమ్ (ఎల్బీ) సుందర్ 86బీ కాన్వే (ఎల్బీ) సుందర్ 17బీ యంగ్ (ఎల్బీ) అశ్విన్ 23బీ రచిన్ (బి) సుందర్ 9బీ మిచెల్ (సి) జైస్వాల్ (బి) సుందర్ 18బీ బ్లండెల్ (బ్యాటింగ్) 30బీ ఫిలిప్స్ (బ్యాటింగ్) 9బీ ఎక్స్‌ట్రాలు: 6బీ మొత్తం: 53 ఓవర్లలో 198/5. వికెట్ల పతనం: 1-36, 2-78, 3-89, 4-123, 5-183. బౌలింగ్: అశ్విన్ 17-1-64-1బీ సుందర్ 19-0-56-4బీ జడేజా 11-1-50-0బీ బుమ్రా 6-1-25-0.

# టెస్ట్ జట్టులో నితీశ్ కుమార్

## ఆస్ట్రేలియా పర్యటనకు ఎంపిక హర్షిత్ రాణాకు చోటు షమి, అక్షర్‌లకు నిరాశ



న్యూఢిల్లీ: అదిరే బ్యాటింగ్‌తో టీమిండియా టీ20 జట్టులో తన స్థానానికి పూర్తిగా న్యాయం చేసిన తెలుగు ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డిపై సెలెక్టర్లకు పూర్తిగా గురి కుదిరినట్టుంది. ప్రతిష్మాత్మక బోర్డర్-గవాస్కర్ టెస్ట్ సిరీసకు శుక్రవారం ప్రకటించిన జట్టుకు పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్ నితీశ్‌ను ఎంపిక చేశారు. నితీశ్‌తోపాటు పేసర్ హర్షిత్ రాణాకు తొలిసారి టెస్ట్ జట్టులో చోటు కల్పించింది. 18 మంది సభ్యుల జట్టుకు రోహిత్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. స్టార్ పేసర్ బుమ్రాను వైస్-కెప్టెన్‌గా నియమించింది. దేశవాళీ పోటీల్లో పరుగుల వరద పారిస్తున్న బెంగాల్ బ్యాటర్ అభిమన్యు ఈశ్వరన్‌కు మూడో ఓపెనర్‌గా స్థానం లభించింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్ నవంబరు 22న పెర్త్‌లో జరిగే తొలి టెస్ట్‌తో ప్రారంభం కానుంది.

షమికి దక్కని స్థానం: సీనియర్ పేసర్ మహ్మద్ షమికి జట్టులో చోటు దక్కలేదు. ఈ ఏడాది ఆరంభంలో పాదం గాయానికి ఆపరేషన్ చేయించుకున్న షమి..తాను ఫిట్‌గానే ఉన్నానని ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. పేసర్ ఆకాశ్‌దీప సింగ్ తన స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. బుమ్రా, సిరాజ్‌తో కలిసి అతడు పేస్ బౌలింగ్ భారాన్ని మోయనున్నాడు. గాయం నుంచి కోలుకోవడంతో పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ జట్టులో పునరాగమనం చేశాడు. స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ గజ్జల్లో గాయం కారణంగా ఎంపికకు అందుబాటులో లేదని బీసీసీఐ తెలిపింది. బ్యాటింగ్‌తోపాటు బౌలింగ్‌లోనూ అద్భుతంగా రాణిస్తున్న స్పిన్నర్ వాషింగ్టన్ సుందర్‌కూ చోటు దక్కింది. ఫలితంగా మరో స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌పై వేటు పడింది.

**టీ20 జట్టులో రమణ్‌దీప్, వైశాఖ్**

సౌతాఫ్రికాతో జరిగే నాలుగు టీ20లకూ టీమిండియాను ప్రకటించారు. కోల్‌కతా నైట్‌రైడర్స్ బ్యాటింగ్ ఆల్‌రౌండర్ రమణ్‌దీప్ సింగ్, కర్ణాటక పేసర్ వైశాఖ్ విజయ్ కుమార్‌లకు తొలిసారి జాతీయ జట్టుకు ఎంపికయ్యారు. అలాగే గాయంతో యువ పేసర్ మయాంక్ యాదవ్‌నూ ఎంపిక చేయలేదు. 15మంది జట్టుకు సూర్యకుమార్ నాయకత్వం వహిస్తాడు. నవంబరు 8న డర్బన్‌తో మ్యాచ్‌తో సిరీస్ మొదలు కానుంది.

ఆసీస్ టూర్‌కు జట్టు: రోహిత్ శర్మ (కెప్టెన్), బుమ్రా (వైస్ కెప్టెన్), జైస్వాల్, ఈశ్వరన్, గిల్, కోహ్లీ, కేఎల్ రాహుల్, పంత్ (కీపర్), సర్ఫరాజ్, జురెల్ (కీపర్), అశ్విన్, జడేజా, సిరాజ్, ఆకాశ్‌దీప, ప్రసిద్ధ్, హర్షిత్ రాణా, నితీశ్ కుమార్‌రెడ్డి, సుందర్. రిజర్వ్: సైనీ, ముకేష్ కుమార్, ఖలీల్ అహ్మద్.

**సఫారీ టూర్‌కు టీ 20 జట్టు సూర్యకుమార్**

(కెప్టెన్), అభిషేక్ శర్మ, శాంసన్ (కీపర్), రింకూసింగ్, తిలక్ వర్మ, జితేశ్ శర్మ (కీపర్), హార్దిక్, అక్షర్, రమణ్‌దీప్, వరుణ్, బిష్ణోయ్, అర్ష్‌దీప్, వైశాఖ్ విజయ్‌కుమార్, అవేశ్, యశ్ దయాల్.

# భారత కుర్రాళ్లకు షాక్

## ఫైనల్లో అఫ్ఘానిస్థాన్.. ఎమర్జింగ్ టీమ్స్‌ఆసియా కప్



అల్ అమెరాత్ (ఒమన్): హ్యాట్రిక్ విజయాలతో ఉన్న భారత్ 'ఎ' జట్టుకు ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్ టీ20 టోర్నీలో గట్టి ఝలక్ తగిలింది. ఐపీఎల్ స్టార్లతో కూడిన ఈ జట్టు సునాయాసంగా ఫైనల్ చేరుతుందనుకున్న వేళ.. అనూహ్యంగా అఫ్ఘానిస్థాన్ 'ఎ' జట్టు చేతిలో భంగపడింది. శుక్రవారం జరిగిన రెండో సెమీఫైనల్లో తిలక్ వర్మ సేన 20 పరుగులతో ఓటమి పాలైంది. దీంతో అఫ్ఘాన్ 'ఎ' తొలిసారి ఫైనల్‌కు చేరింది. ముందుగా అఫ్ఘాన్ 20 ఓవర్లలో 4 వికెట్లకు 206 రన్స్ చేసింది. ఓపెనర్లు సెదికుల్లా అతల్ (83), జుబైద్ అక్బరి (64), కరీమ్ జనత్ (41) అదరగొట్టారు. రసిఖ్ సలామ్‌కు 3 వికెట్లు దక్కాయి. భారీ ఛేదనలో భారత్ 'ఎ' 20 ఓవర్లలో 186/7 స్కోరుకే పరిమితమైంది. రమణ్‌దీప్ (64), బదోని (31), నిశాంత్ (23) మాత్రమే ఆకట్టుకున్నారు. గజన్‌ఫర్, అబ్దుల్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ఆదివారం జరిగే ఫైనల్లో శ్రీలంక 'ఎ'తో అఫ్ఘాన్ తలపడనుంది. మరో సెమీస్‌లో డిఫెండింగ్ చాంప్ పాకిస్థాన్ 'ఎ'పై శ్రీలంక 'ఎ' 7 వికెట్లతో నెగ్గింది.




## రెడ్ బికినీలో తేజస్వి.. సెగలు పుట్టిస్తున్న స్టిల్స్

టాలీవుడ్‌లో తనదైన స్టైల్‌తో ఓ ప్రత్యేకమైన క్రేజ్‌ను సంపాదించుకున్న తేజస్వి మదివాడ.. సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు హాట్ టాపిక్ అవుతూనే ఉంది. ఇన్ స్టాల్ గ్రామ్ లో ఆమె సొగసులు.. ఫ్యాషన్ స్టేట్‌మెంట్స్ ఫ్యాన్స్‌ను మరింత దగ్గర చేసాయి. ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఫోటోలు నెట్టింట సెన్సేషన్ అవుతున్నాయి. తాజాగా తేజస్వి రెడ్ కలర్ బికినీలో దిగిన ఫోటోలను షేర్ చేసింది. '%ూూ Xu Xూ%!' అంటూ క్యాప్షన్ పెట్టిన ఆ ఫోటోలు నెటిజన్లను ఆకర్షిస్తున్నాయి. ఆ డీప్ రెడ్ టోన్ లుక్‌తో తేజస్వి స్టన్నింగ్‌గా కనిపిస్తోంది. కూల్ సన్‌గ్లాసెస్, క్లీన్ అండ్ క్లాసీ లుక్‌తో స్మార్ట్‌గా పోజులిస్తూ అందరినీ అట్రాక్ట్ చేసింది. ఈ ఫోటోల్లోని గ్లామర్ దెబ్బకు ఫ్యాన్స్ ఫిదా అయ్యారు. ప్రైవేట్ పూల్ సైడ్‌లో ఈ ఫోటో షూట్ చేసినట్టుగా కనిపిస్తోంది. అంతకు ముందు కూడా తన ఫిట్‌నెస్, స్టైలిష్ డ్రెస్సింగ్ సెన్స్‌తో తేజస్వి తరచూ సోషల్ మీడియా ఫాలోవర్లను అలరిస్తుంది. గ్లామర్ ఫోటో షూట్స్ తో తన అందాన్ని హైలైట్ చేస్తూ ఉండటం ఆమెకి కొత్తేమి కాదు. ఈసారి తేజస్వి చేసిన ఫోటో షూట్ గతంలో ఎన్నడూ లేనంత హాట్ టాపిక్ అయింది. ఫ్యాన్స్ కామెంట్స్ కూడా అదే రేంజ్ లో వచ్చాయి.

## శృతి హాసన్.. మరొకటి కూడా పాయే..

సౌత్ ఇండియన్ స్టార్ హీరోయిన్ శృతి హాసన్ చాలా తొందరగానే తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ సొంతం చేసుకుంది. అయితే ఆమె గత కొన్నేళ్లుగా సినిమాల విషయంలో ఎందుకనో ఎక్కువ గ్యాప్ తీసుకుంటుంది. చివరిగా 'సలార్' మూవీలో కనిపించింది. దాని తర్వాత ఇప్పటి వరకు ఆమె ఎలాంటి సినిమాలతో ప్రేక్షకుల ముందుకి రాలేదు. నిజానికి ఆమె చేతిలో నాలుగు సినిమాలు ఉన్నాయి. సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'కూలీ' మూవీలో శృతి హాసన్ నటిస్తోంది.

సినిమాలో ఆమె పాత్ర చాలా కీలకంగా ఉంటుందని టాక్ వినిపిస్తోంది. తెలుగులో అడివి శేష్ హీరోగా తెరకెక్కుతోన్న 'డెకాయిట్' మూవీలో ఆమె హీరోయిన్ గా చేస్తోంది. సినిమాలో కొన్ని సన్నివేశాలు కూడా షూట్ చేశారు. డెకాయిట్ మూవీ టీజర్ కూడా రిలీజ్ అయ్యింది. అయితే క్రియేటివ్ డిఫరెన్స్ కారణంగా 'డెకాయిట్' మూవీ నుంచి ఆమె తప్పుకుంది. షూటింగ్ ఆలస్యం కావడం వలన డేట్స్ అడ్జస్ట్ చేయలేక డెకాయిట్ నుంచి తప్పుకుందనే ప్రచారం నడిచింది. ఇదిలా ఉంటే తాజాగా మరో సినిమా నుంచి కూడా శృతి హాసన్ తప్పుకునుంది. ఇండో-ఆంగ్లో బేస్డ్ ప్రొడక్షన్ లో 'చెన్నై స్టోరీ' అనే సినిమాకి గతంలో ఆమె గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. నిజానికి ఈ సినిమాని సమంత చేయాల్సింది. అయితే ఆమె మాయోసైటిస్ బారిన పడటంతో 'చెన్నై స్టోరీ' ప్రాజెక్ట్ ని వదులుకుంది. దీంతో ఈ మూవీలో మెయిన్ లీడ్ కోసం శృతి హాసన్ ని కన్ఫర్మ్ చేశారు. ఎందుకనో సడెన్ గా ఈ సినిమా నుంచి ఆమె తప్పుకుందని తెలుస్తోంది. కారణాలు ఏంటనేది అయితే బయటకి రాలేదు. 'చెన్నై స్టోరీ' సినిమా శృతి చేయడం లేదనే విషయం తెలుస్తోంది. ఆమె తప్పుకోవడంతో ఇప్పుడు ఈ చిత్రం కోసం వేరొక హీరోయిన్ ని తీసుకునే పనిలో మేకర్స్ ఉన్నారు. ఇలా రెండు క్రేజీ ప్రాజెక్ట్స్ ని అయితే శృతి హాసన్ ఈ మధ్యకాలంలో వదులుకొని అందరికి షాక్ ఇచ్చింది. ప్రస్తుతం ఆమె చేతిలో 'కూలి' మాత్రమే ఉంది.





## నా విలువను పెంచదు..

### పీఆర్ ఏజెన్సీపై సాయి పల్లవి కామెంట్స్

ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న భామల్లో ఒకరు సాయి పల్లవి. ఈ బ్యూటీ నటిస్తోన్న సినిమాల్లో ఒకటి అమరన్. శివకార్తికేయన్ నటిస్తోన్న ఈ చిత్రం అక్టోబర్ 31న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది. సాధారణంగా బాలీవుడ్ సెలబ్రిటీలు తమ స్టార్‌డమ్, మార్కెట్‌ను పెంచుకునేందుకు పీఆర్ ఏజెన్సీలను పెట్టుకుంటారని తెలిసిందే. అమరన్ ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న సాయిపల్లవి బీటౌన్‌లో పీఆర్ మాఫియా గురించి చెప్పుకొచ్చింది. తన ఇమేజ్‌ను పెంచుకోవడానికి పీఆర్ ఏజెన్సీ ఆఫర్‌ను తిరస్కరించిందట సాయిపల్లవి. ఈ విషయాన్ని ఓ ఇంటర్వ్యూలో చెప్పింది. బాలీవుడ్‌కి చెందిన ఓ వ్యక్తి ప్రొఫెషనల్‌గా నా ఇమేజ్‌ను మరింత పెంచుకునేందుకు ఏజెన్సీ అవసరమా..? అని అడిగాడు. అలా చేస్తే నేను లైమ్‌లైట్‌లో ఉంటా. అందరూ నా గురించి మాట్లాడతారని అతడు చెప్పాడు. నేను మాత్రం వద్దని చెప్పాను. ఎందుకంటే పీఆర్ ఏమీ ఇవ్వదు. అంతేకాదు పీఆర్ నా విలువను పెంచదు. నా గురించి తరచూ మాట్లాడితే జనాలకు విసుగు వస్తుంది. నేను ఖాళీ పబ్లిసిటీ కంటే నిజమైన అనుబంధానికి ఎక్కువ విలువ ఇస్తానని చెప్పుకొచ్చింది సాయిపల్లవి. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. సాయిపల్లవి మరోవైపు నాగచైతన్య హీరోగా నటిస్తోన్న తండేల్‌లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇందులో శ్రీకాకుళం అమ్మాయి సత్యగా కనిపించనుంది. హిందీలో రామాయణతోపాటు టైటిల్ ఫిక్స్ కాని మరో సినిమా కూడా చేస్తోంది.

Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986